# నూతన ఆశయాలు అంకురింపజేసే పండుగ ఉగాది



క్రోధి నామ సంవత్సరానికి వీడ్కోలు...

శ్రీ విశ్వవసు నామ సంవత్సరానికి స్వాగతం

2 లో..

సిరిసిల్ల బ్యూరో, మార్చి 29, ప్రభాతవార్త : సృష్టికి ఆరంభం...మంచికి శ్రీకారం 'ఉగాది' జీవితంలో కోరదగింది కొత్త దనాన్నే ఎందుకంటే కొత్త ఎప్పుడు ఆనందంగా ఉంటుంది. నిన్నటి కాలం వెనక్కి వెళ్లి...నేటి కాలం ముందుకొచ్చింది..శ్రీ కోధి నామ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ శ్రీ విశ్వవసు నామ సంవత్సరానికి స్వాగతం పలుకుదాం.

కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 30, మార్చి 2025 16 పేజీలు



# మళ్ళీ తెరపైకి భూ మాఫియా

100 సర్వే నంబర్ లో పట్టదారులేవరు..?

సంవత్సరాలుగా కొనసాగుతున్న వివాదం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: కబ్జా...కబ్జా...ఖాళీ స్థలం కనిపిస్తే చాలు..పాగా వెయ్యాలి.. ఛాన్స్ దొరికితే సేటిల్మెంట్ చేసుకొని అందినకాడికి దండుకొని పక్కకి జరగాలి. లేకపోతే మోఖపై వివాదం సృష్టించాలి.. చట్టం వారికి చుట్టం అయిందా.. గత కొంతకాలంగా భూ మాఫియా స్తబ్దత కొనసాగింది.. చట్ట వ్యతిరేక పనులు చేసిందుకు వెనుకడిన మాఫియా ఇప్పుడెందుకు రెచ్చిపోతుంది... వారి వెనుక ఉన్నది ఎవరు.. పాత్ర దారులు ఎవరు... సూత్రధారులు ఎవరు... మళ్ళీ కరీంనగర్ జిల్లాలో భూ మాఫియా కోరలు చాపుతోంది..

## అసలేం జరిగింది...?

కరీంనగర్ పట్టణంలోని వ్యవసాయేతర భూమి 100 సర్వే నంబర్ లో భూ వివాదం గత కొన్నేళ్లుగా కొనసాగుతుంది..అయితే అందులో 1993 నుంచి మొఖపై ఉన్న వారిని కభళించే హస్తం ఎవరిది అనే చర్చ కొనసాగుతోంది...అప్పటి నుంచి మోఖపై ఉన్నవారిని తొలగించి కబ్జా చేసేందుకు కుట్ర జరుగుతోందనీ అసలు భూమి కొన్న వారి వాదన అయితే..అమ్ముకున్నప్పటికి అసలు పట్టదారులం మేము అని పాత పహణిలో మా పేరు ఉంది అనే వాదన మరో వైపు..అందుకు భూ మాఫియా మొదట గత కొన్నేళ్ల క్రితం మొఖపైకి వెళ్లి గోడను కూల్చేశారు..అప్పుడు వారిపై కేసులు కూడా నమోదు అయ్యాయి..

16లో..





2లో..

# చత్తీస్‌ఘడ్‌లో ఎన్‌కౌంటర్‌ల పరంపర..

గోగుండ కొండ మీద.. ఎదురుకాల్పుల్లో 17మంది నక్సల్స్ మృతి..

ఏప్రిల్ 4న బీజాపూర్ జిల్లా బంద్‌కు పిలుపునిచ్చిన.. మావోయిస్టు అధికార ప్రతినిధి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: భారత ప్రభుత్వం ముందస్తుగా ప్రకటించినట్లుగానే అపరేషన్ కగార్‌లో భాగంగా గత సంవత్సరం కాలంగా చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో అపరేషన్ కగార్‌లో పలు ఎన్‌కౌంటర్‌లో వందలాది మంది మావోయిస్టులు హతమైనప్పటికి..






అడ్డంగా దొరికిన మార్కెట్ కమిటీ సెక్రటరీ

2 లో..

# లైసెన్స్ పునరుద్ధరణకు లంచం

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: పండ్ల వ్యాపారం లైసెన్స్ పునరుద్ధరణ కోసం లంచం డిమాండ్ చేసిన వ్యవసాయ మార్కెట్ సెక్రెటరీ అవినీతి నిరోధక శాఖ అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు. ఔట్సోర్సింగ్ ఉద్యోగి సెక్యూరిటీ గార్డ్ ద్వారా వ్యాపారి నుండి 60000 నగదు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. కరీంనగర్ వ్యవసాయ మార్కెట్లో రెండేళ్లుగా ఫ్రూట్ మార్కెట్ కూడా నిర్వహిస్తున్నారు. వ్యాపార నిర్వహణ కోసం లైసెన్స్ కలిగిన వ్యాపారి తిరిగి పునరుద్ధరించుకునేందుకు మార్కెట్ కమిటీ సెక్రటరీ సంప్రదించగా డబ్బులు డిమాండ్ చేశారు.

# చత్తీస్‌ఘఢ్‌లో ఎన్‌కౌంటర్‌ల పరంపర..

మొదటి పేజి తరువాయి..

ఇటీవల 2025 జనవరి 1నుండి మార్చి 29వ తేది వరకు చత్తీస్‌ఘడ్ దండకారణ్యంలో 90రోజుల్లో వందమంది మావోయిస్టులు హతమైనట్లు పోలీసుల గణంకాలు వెల్లడిస్తున్నాయి. శనివారం చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని సుక్మాజిల్లా గొగుండ కొండ మీద ఉ ప్ర ం ప ల్లి ల లో మావోయిస్టులకు, భద్రత బలగాలకు జరిగిన ఎదురుకాల్పుల్లో 17మంది మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తుంది. మృతుల్లో బస్తర్ డివిజన్ ఇంచార్జి ఎస్‌జెడ్‌సి మెంబర్ జగదీష్ అలియాస్ బుద్రు ఈ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందినట్లు తెలుస్తుంది. సుక్మాజిల్లా గొగుండ కొండపై మావోయిస్టులు సంచరిస్తున్నారన్న నిఘా వర్గాల పక్కా సమాచారం మేరకు శుక్రవారం సాయంత్రం నుండే ఉప్పంపల్లి ప్రాంతానికి బిఎస్‌ఎఫ్, సిఆర్‌పిఎఫ్, డిఆర్జి, బస్తర్ ఫైటర్స్, స్పెషల్ పోలీస్ పార్టీ బలగాలు దండాకరణ్యంలో చుట్టుముట్టినట్లు తెలుస్తుంది. ఉదయం 7గంటల ప్రాంతంలో భద్రత బలగాలను చూసిన నక్సల్స్ ఒక్కసారిగా ఎదురుకాల్పులకు తెగబడడంతో, డిఆర్జి బలగాలు ఎదురుకాల్పులు జరపడంతో సుమారు నాలుగు గంటల పాటు ..గొగుండ కొండపై ఉప్పంపల్లి దండకారణ్యంలో తుపాకుల మోతలు దద్దరిల్లినట్లు ఆదివాసీ గుడాల ప్రజలు వెల్లడిస్తున్నారు. కాల్పుల అనంతరం ఆ ప్రాంతంలో పోలీస్ అధికారులు శోదించగా, అధునాతన ఆయుదాలు, మందుగుండు సామాగ్రి, కిట్ బ్యాగులు, పార్టీ సాహిత్యం, ఎలక్ట్రానిక్ పరికరాలు పెద్ద మొత్తంలో లభ్యమైనట్లు తెలుస్తుంది. ఈ కాల్పుల్లో మొదట ఎదరుకాల్పుల్లో 15మంది మరణించారన్న సమాచారం అందగా, శనివారం సాయంత్రానికి కల్ల 17మంది మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తుంది. బిజాపూర్, సుక్మా, కాంకేర్, నారయణపూర్ జిల్లాల పరిధిలోని దండకారణ్యంలో పోలీస్ భద్రత బలగాలు చెట్టు చెట్టును, పుట్ట పుట్టను నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది. మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలను సుక్మాజిల్లా పోలీస్ ఉన్నతాధికారులు సమీపాన ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నట్లు తెలిసింది. మృతి చెందిన మావోయిస్టుల వివరాలు పోలీసులు, మాజీలు, ఆదివాసీ గుడాల సహాకారంతో గుర్తింపు పనిలో నిమగ్నమై ఉన్నట్లు తెలుస్తుంది. కాల్పుల్లో మృతి చెందిన ఎస్‌జెడ్‌సి మెంబర్ జగదీష్ అలియాస్ బుద్ర సుక్మాజిల్లా దండకారణ్య ప్రాంతంలో అనేక సంఘటనల్లో డిఆర్జి సైనికులను బలిదానం చేసిన సంఘటనలో అత్యంత ముఖ్యుడని, అతినిపై చత్తీస్‌ఘడ్ ప్రభుత్వం 25లక్షల రివార్డు ఉన్నట్లు పోలీస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇదిఇలా ఉండగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా 2026 మార్చి 31వరకు నక్సల్స్ రహిత భారత్‌గా దేశం ఉండిపోతుందని, ఆయన ప్రకటించడం దానికి అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అపరేషన్ కగార్‌ను తీవ్రతరం చేయడంతో చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని నాలుగు జిల్లాల సరిహద్దుల్లో ఉన్న దండకారణ్యంలో నిత్యం ఎక్కడో ఒకచోట ఎదురుకాల్పుల్లో పదుల సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందడం వందలాది మంది లొంగిపోవడంతో దండకారణ్యం మావోయిస్టుల కదలికలు అంతంత మాత్రంగానే మిగిలిపోయాయి. ఇలాంటి ఎన్‌కౌంటర్‌ల పరంపర ఇలాగే కొనసాగితే, దండకారణ్యంలో ఇక చెట్లు, పుట్టలు, ఆదివాసీ ప్రజలు తప్ప అక్కడ విప్లవ పార్టీలు మనుగడ ఇక ప్రశ్నార్ధకమే అవుతుందని ఆ ప్రాంత ఆదివాసీ గుడాల ప్రజలు వాపోతున్నారు.


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
పశ్చిమ బస్తర్ డివిజన్

### ఏప్రిల్ 4న బీజాపూర్ జిల్లా బంద్‌కు పిలుపునిచ్చిన.. మావోయిస్టు అధికార ప్రతినిధి మోహన్...

అపరేషన్ కగార్ పేరుతో అమాయక గిరిజనులను, మావోయిస్టు సానుభూతి పరులను పోలీసు బలగాలు చత్తీస్‌ఘడ్ బీజాపూర్, సుక్మా, నారాయణపూర్ జిల్లాలలో అదుపులోకి తీసుకుని, అమాయకులని చిత్రహింసలకు గురిచేసి, ఎన్‌కౌంటర్‌ల పేరిట కాల్చి చంపుతున్నారని, పోలీసుల హత్యాకాండను నిరిసిస్తూ, ఏప్రిల్ 4వ తారీఖున బీజాపూర్ జిల్లా బంద్ పాటించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) పశ్చిమ బస్తర్ డివిజన్ అధికార ప్రతినిధి మోహన్ శనివారం పత్రికలకు పంపిన ఒక సుదీర్ఘ లేఖలో పిలుపునిచ్చారు. 2025 జనవరి 12న బందెపార దగ్గర ఐదుగురు మావోయిస్టులను, ఫిబ్రవరి 1న ఏడుగురు గ్రామస్తులను, ఫ్రిబ్రవరి 9న జలిమెరు దగ్గర 31మంది కామ్రెడ్స్‌ను మార్చి 20న గంగలూర్ ఏరియాలో 26మంది కామ్రెడ్స్‌ను, అదే రోజు కాంకేర్‌లో 4 కామ్రెడ్స్‌ను, మార్చి 25న మాడ్ డివిజన్, ఇందిరావతి ఏరియాలో ముగ్గురు కామ్రెడ్స్‌ను, మొత్తం 78మంది మావోయిస్టులు అమరులయ్యారని, వారికి వినమ్రంగా జోహార్లు అర్పించేందుకు 4న బంద్‌ను ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజాస్వామిక హక్కులను కాపాడేందుకు ప్రజాపోరాట చైతన్యాన్ని, కాపడవల్సిన బాధ్యత అందరిపైన ఉందని, అందరు కలిసి రావాలని, మావోయిస్టు నేత మోహన్ తన లేఖలో పిలుపునిచ్చారు.

# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆగదు పార్లమెంట్ ఆమోదించడం తథ్యం

### దేశం కోసం కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు వెనుకాడబోము

### కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్



కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :

భారత రాజ్యాంగానికి భవిష్యత్‌లో ఆర్‌ఎస్‌ఎస్ భావజాలంతోనే ముప్పు పొంచి ఉందంటూ మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. మజ్లిస్ పార్టీయే అసలైన దేశద్రోహ పార్టీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం జాతీయవాద భావజాలంతో పనిచేస్తోందన్నారు. వక్ఫ్ బోర్డు బిల్లు పై దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తోందన్నారు. ఒవైసీసహా కుహనా లౌకిక వాదులు ఎంత అడ్డుకున్నా పార్లమెంట్ లో అతి త్వరలోనే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఆమోదం పొందుతుందని స్పష్టం చేశారు. దేశం ప్రజల కోసం మోదీ ప్రభుత్వం మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు వెనుకాడబోదని ఉద్ఘాటించారు. శనివారం కరీంనగర్ జిల్లా కోర్టు కాంప్లెక్స్ లోని న్యాయవాదుల డిజిటల్ లైబ్రరీ కోసం బండి సంజయ్ రూ.15 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులంతా బండి సంజయ్ ను సన్మానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజ్ కుమార్, కార్యదర్శి బేతి మహేందర్, బాస సత్యనారాయణ, కోమాల ఆంజనేయులు తదితరులు హాజరై ప్రసంగించారు. బండి సంజయ్ మాట్లాడుతూ న్యాయవాదుల కాన్ఫరెన్స్ కోసం సీఎస్సార్ ఫండ్స్ నుండి మరో రూ.50 లక్షల సాయం చేసేందుకు నావంతు క్రుషి చేస్తానన్నారు. ఈ దేశ ప్రజల ఆస్తిపాస్తులు కాపాడాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై అందరి అభిప్రాయాలు తీసుకున్నాం, దేశమంతా తిరిగి అభిప్రాయాలను సేకరించామని చెప్పారు. అతి త్వరలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందడం తథ్యమన్నారు.మతం కోణంలో ఆలోచించి దీనిని అడ్డుకోవడం సరికాదన్నారు. అలాంటి వారిపై ప్రజలు తిరగబడే ప్రమాదం ఉందన్నారు. దేశ శ్రేయస్సు కోసం మోదీ ప్రభుత్వం మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సకాలంలో పరిష్కరించాలి

### ఎస్సీ, ఎస్టీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

### ప్రభుత్వ శాఖలలో రోస్టర్ పాయింట్ ప్రకారం పదోన్నతులు

### రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చెర్మన్ బక్కి వెంకటయ్య

### సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సమీక్ష



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సకాలంలో పరిష్కరించాలని, అందించిన ఫిర్యాదులకు వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి సంబంధిత నేరస్తులను అరెస్టు చేయాల్సి ఉంటుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ, డిసిపి, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, కే.లక్ష్మీనారాయణ, కుశ్రం నీలాదేవి, రేణిగుంట్ల ప్రవీణ్, జిల్లా శంకర్‌లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు. పెద్దపల్లి జిల్లాకు వచ్చిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులను అదనపు కలెక్టర్ సాదరంగా స్వాగతించారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను, విద్య, వైద్యం సంక్షేమ రంగంలో ఎస్సీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను అదనపు కలెక్టర్ వివరించారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, జిల్లాలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో పెండిరగ్ ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కోర్టులలో పెండిరగ్ ఉన్న కేసులు శిక్ష వచ్చేలా సాక్ష్యాలను ప్రవేశ పెట్టాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీస్ కేసులకు సంబంధించి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు కొరకు తహసిల్దార్ ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద ఎస్సీ ఎస్టీలకు 100!! పని దినాలు కల్పించాలని, వేసవి దృష్ట్యా పని ప్రదేశాలలో చల్లని త్రాగునీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ శాఖలలో ఎస్సీ ఎస్టీ అధికారులకు రోస్టర్ పాయింట్ ప్రకారం పదోన్నతులు సజావుగా పారదర్శకంగా వచ్చేలా వ్యవహరించాలని కోరారు. ఎస్సీలు హత్యకు గురి కాబడితే చట్టం ప్రకారం వారి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, పెన్షన్, భూమి మంజూరు చేయాలని అన్నారు. గత 5సంవత్సరాలుగా ఎస్సీ హత్య కేసుల్లో అందించిన పరిహార వివరాలు అందించాలని, నెల రోజుల వ్యవధిలో పెండిరగ్ పరిహారం, ఉద్యోగం పెన్షన్ మంజూరు చేయాలని అన్నారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ,సభ్యులను జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, పెద్దపల్లి, గోదావరిఖని ఎసిపిలు, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# లైసెన్స్ పునరుద్ధరణకు లంచం

మొదటి పేజి తరువాయి..

వ్యాపారం చేసుకోవడానికి లైసెన్సు తప్పనిసరి కావడంతో చేసేది లేక ఆ వ్యాపారి డబ్బులు ఇచ్చేందుకు అంగీకరించి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఫిర్యాదు అందిన వెంటనే రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు శనివారం వ్యాపారి వద్దనుంది లంచం డబ్బులు తీసుకుంటుండగా దాడులు నిర్వహించి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వ్యవసాయ మార్కెట్ సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ పురుషోత్తం, మార్కెట్ కమిటీ సెక్యూరిటీ గార్డ్ కరివేద శ్రీనివాస్ రెడ్డి ద్వారా డబ్బులు తీసుకుంటుండగా పట్టుకొని రసాయనిక పరీక్షలు నిర్వహించారు. లంచం తీసుకున్నట్లు నిర్ధారణ కావడంతో ఇద్దరినీ అదుపులోకి తీసుకొని ఎసిబి కార్యాలయానికి తరలించారు. పూర్తి విచారణ అనంతరం నిందితులిద్దరిని కరీంనగర్ ఏసీబీ కోర్టులో హాజరు పరచనున్నట్లు డిఎస్పి రమణమూర్తి తెలిపారు.

# నూతన ఆశయాలు ఆంకురింపజేసే పండుగ ఉగాది

మొదటి పేజి తరువాయి..

ఉగాది అంటే అందరికి గుర్తుకు వచ్చేది తెలుగు వారి పండుగ. తెలుగు సంవత్సరం ఈ రోజు నుంచే ప్రారంభమవుతుంది. అందుకే ఇది తెలుగు వారి పండుగగా గుర్తింపు తెచ్చుకుంది. చైత్రశుద్ధ పాడ్యమి నాడు వచ్చే ఈ పర్వదినానికి ఎంతో ప్రాదాన్యత ఉంది. ఈ నూతన సంవత్సరంలో రాశి పలాలు, గ్రహస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకుని గ్రహశాంతులు లాంటి కార్యక్రమాలు జరిపించుకుని సుఖంగా ఉండేందుకు పంచంగ శ్రవణాన్ని చేస్తారు. శ్రీ క్రోధి నామ సంవత్సరానికి ముగింపు పలికి శ్రీ విశ్వవసు నామ సంవత్సరానికి స్వాగతం పలుకడానికి జిల్లా ప్రజలు సర్వం సిద్ధం చేసుకున్నారు. ఉగాది రోజున ముఖ్యమైన వంటకం ఉగాది పచ్చడి. షడ్రుచుల సమ్మేళనంగా చేసే ఈ పచ్చడి జీవితంలో జరిగే ఆయా అనుభవాలను సూచిస్తుంది. జీవితంలో అన్ని భావనలను చేప్పే భావం ఇందులో ఇమిడి ఉంది. పచ్చడి ఒక్కొక్క పదార్థం ఒక్కో బావానికి, అనుభవానికి ప్రతీక. బెల్లం తీపి ఆనందానికి ప్రతీక, ఉప్పు జీవితంలో ఊత్సహం రుచికి సంకేతం, వేపపువ్వు చేదు భాదకలిగించే అనుభవాలు, చింతపండు పులుపు నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులు, పచ్చి మామిడి ముక్కలు వగరు కొత్త సవాళ్ళు, కారం సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితులు ఉంటాయని నమ్మకం. ఉగాది పచ్చడిలో ఎంతటి ప్రాముఖ్యత ఉందో అర్థమవుతుంది. ఉగాది పండుగను పురస్కరించుకుని గ్రామాల్లో ప్రధాన కూడళ్ల వద్ద బ్రహ్మణులు పంచాంగ శ్రవణాన్ని చదివి వినిపిస్తారు. పట్టణాల్లో దేవాలయాల్లో పంచాంగ శ్రవణాన్ని చెబుతారు. ఉగాది కొత్త సంవత్సరాన్ని ఘనంగా ఆదివారం జరుపుకునేందుకు ప్రజలు ఏర్పాట్లు చేసుకున్నారు.

# భారత రాజ్యాంగాన్ని రక్షించాలి

- అంబేద్కర్ రూపొందించిన హక్కులు కాపాడాలి
- అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
-పట్టభద్రులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని రక్షి ంచ డంతోపాటు అంబేద్కర్ రూపొందించిన చట్టాలను,హక్కులను సంరక్షి ంచాలని పట్ట భద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజై బాపు జై భీమ్ జై సంవిదాన్ సన్నాహాక కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లా కేంద్రం లోని ఇందిరా భవన్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహిం చారు. సంవిధానం రక్షణకు కార్యకర్తలతో ప్రతిజ్ఞ..312 మందికి రూ.3కోట్ల 10 లక్షల 2 వేలు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు.ఏఐసీసీ, టీ పీ సీ సీ ప్రతినిధులు హాజరు..సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యంగాన్నీ రక్షి ంచాలని, అంబేద్కర్ కల్పించిన హక్కుల ను కాపాడాలని జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమాన్నికాంగ్రెస్ చేపట్టింది. ఈ కార్యక్రమం పార్టీ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడు తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరూ సద్విని చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పోరాడు తానని వారి కష్టసుఖాలను పాల్పంచుకోవడమే నా అభిమ తమని పేర్కొన్నారు. ప్రజల అవసరాలు నా అవసరాలుగా భావించి పేద ప్రజలకు మేలు చేసినప్పుడే సంతృప్తిగా ఉంటుందని పేర్కొన్నారు. 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నానని అంతేకాకుండా ఎన్నికలలో ఓటములు గెలుపులు సహజమని పదవులు ఉన్నా లేకపోయినా ప్రజాసేవయే పరమావధిగా చేయడమే నా లక్ష ్యం అని బడుగు బలహీన వర్గాల ప్రజల సంతోషంగా ఉంటేనే నాకు సంతోషమని అందుకే ప్రజా జీవితంలో ప్రజల కోసమే పని చేశానని ప్రజల సంక్షేపం కోసం వా అభివృద్ధి కోసం చివరి దశ వరకు పనిచేస్తానని పేర్కొన్నారుజిల్లా పరిశీలకులు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, టీ పీసీసీ ప్రతినిధి అవేజ్, రుద్ర సంతోష్ హాజరయ్యారు.ప్రజల హక్కులను కాపాడేందుకు నాలుగు దశాబ్దాలుగా ప్రజల గొంతుక గా నిలిచానని, పార్టీ నీ బలోపేతం చేయడంలో కృషి చేశానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ భారత సంవిధాన రక్షణ అందరి బాధ్యత అని అన్నారు.ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కత్తి వెంకట స్వామి మాట్లాడుతూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సేవలు రాష్ట్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీ కి అవసరమని, అధిష్టానం దృష్టికి సైతం తీసుకెల్లామని అన్నారు.అనంతరం జగిత్యాల నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 312 మందికి రూ.3కోట్ల 10 లక్షల 2 వేలు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కృష్ణారావు కొత్త మోహన్ బండ శంకర్ నందయ్య రాజేందర్, దుర్గయ్య , రేపల్లె హరికృష్ణ, శ్రీనివాసరెడ్డి, గాజుల రాజేందర్ , తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి పిప్పర్ అనిత, రఘువీర్ గౌడ్ స్వామి రెడ్డి, పుప్పాల అశోక్ దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## భూ వివాదంలో ఇరు వర్గాలపై కేసు నమోదు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

నగరంలోని దుర్గమ్మ గడ్డ ప్రాంతంలోని ఓ భూమి వాదంలో ఇరువర్గాలపై పోలీసులు కేసు నమోదు చేశారు. దుర్గమ్మ గడ్డకు చెందిన సర్వేనెంబర్ 100 లో లింగంపల్లి నారాయణ తన కుటుంబ సభ్యులతో కలిసి భూమిని చదును చేసేందుకు వెళ్లగా పెద్దపల్లి రవి అనే వ్యక్తి అక్రమంగా భూమి మీద ప్రవేశించి కులం పేరుతో తిట్టి చంపుతానని బెదిరించాడని ఫిర్యాదు చేశాడు. మరోవైపు పెద్దపల్లి రవి అనే వ్యక్తి అదే సర్వే నెంబర్ లో 23 గుంటల భూమి కొనుగోలు చేశానని అందులో రేకుల షెడ్డు నిర్మించుకొని ఉండగా లింగంపల్లి నారాయణ అతని అనుచరులు జెసిబి సహాయంతో గేటు తొలగించి సీసీ కెమెరాలు ధ్వంసం చేసి భయభ్రాంతులకు గురి చేశారని ఫిర్యాదు చేశాడు. ఇరువర్గాల నుంచి ఫిర్యాదుల స్వీకరించిన పోలీసులు రెండు కేసులు నమోదు చేసినట్టు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి తెలిపారు.

## ఆదర్శ పాఠశాలలో ముందస్తు ఉగాది సంబరాలు

చిగురుమామిడి, ప్రభాత వార్త:



స్థానిక ముల్కనూర్ ఆదర్శ పాఠశాల లో ముందస్తు ఉగాది సంబరాలు శనివారం రోజున నిర్వహించుకున్నారు. పాఠశాలను మామిడి తోరణాలతో అలంకరించి ఉగాది పచ్చడి విద్యార్థులందరికీ రుచి చూపించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ మాట్లాడుతూ తెలుగు సంవత్సరం ఈ రోజు నుంచే ప్రారంభమవుతుంది.ఈ నూతన సంవత్సరంలో రాశిఫలాలు, గ్రహస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకొని గ్రహశాంతులు లాంటివి జరిపించుకొని సుఖంగా ఉండేందుకు పంచంగ శ్రవణాన్ని చేస్తారు.తెలుగువారే కాకుండా మరాఠీలు కూడా ఈ రోజు ఖగుడిపద్వాఖిగా, తమిళులు ఖపుత్తాండుఖి అనే పేరుతో, మలయాళీలు ఖవిషుఖి అనే పేరుతో, సిక్కులు వైశాఖీగా, బెంగాలీలు ఖపోయ్ లా బైశాఖ్ఖి గా జరుపుకుంటారు.ఉగాది పచ్చడి. షడ్రచుల సమ్మేళనం అని,ఈ పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుంది. చేదు అనుభవాలను త్యజించి మధుర అనుభవాలను అన్వేషించుకుంటూ నూతన సంవత్సరంలో లక్ష ్యసాధనకై పరిశ్రమించాలని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### అంతర్ రాష్ట్ర సైబర్ క్రైమ్

## నిందితుడి పట్టివేత

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:

ఇన్వెస్ట్మెంట్ పేరుతో డబ్బులు దోచుకున్న సైబర్ నేరస్తుడిని అదుపులోకి తీసుకున్నట్లు కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు.పోలీసుల కథనం మేరకు...కరీంనగర్ పట్టణంలో నివసిస్తున్నటువంటి బాధితుడికి సోషల్ మీడియా ప్లాట్ఫారం అయినటువంటి ఇన్స్టాగ్రామ్ లో ఇన్వెస్ట్మెంట్ కు సంబంధించినటువంటి ప్రకటన చూసి ఆ ప్రకటనతో ఆకర్షితుడై జులై 2024 నుంచి ఇన్వెస్ట్మెంట్ పెట్టడం ప్రారంభించాడు.ఇన్వెస్ట్మెంట్ పెట్టే క్రమంలో మొదటగా పెట్టినటువంటి వెయ్యి రూపాయలకు రెండు వేల రూపాయల వరకు లాభం రావడం జరిగింది.బాధితుడు సైబర్ నేరగాళ్ల మొదట పంపించినటువంటి లాభాన్ని చూసి వారి మాటలను నమ్మి వారు చెప్పినటువంటి బ్యాంక్ అకౌంట్లో ఏడు దఫాలుగా లోన్ సైతం తీసుకొని దాదాపు నలభై లక్షల తొంభై వేల రూపాయల వరకు ఇన్వెస్ట్మెంట్ పెట్టడం జరిగింది.నేరస్తులకు డబ్బులు పంపించే సమయంలో మోసం చేస్తున్నారని గుర్తించలేకపోయానని, ఆ తర్వాత తాను మోసపోయానని గుర్తించి గత సంవత్సరం. ఆగస్టు నెలలో సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ సెంటర్ 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయడం జరిగింది.సైబర్ క్రైమ్ కు పిటిషన్ రాగానే కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓగా విధులు నిర్వహిస్తున్నటువంటి డిఎస్పి నర్సింహారెడ్డి వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ ప్రారంభించడం జరిగింది. కేసు విచారించే సమయంలో నేరస్తులు గుజరాత్ రాష్ట్రానికి సంబంధించిన బ్యాంక్ అకౌంట్లలో డబ్బులను ట్రాన్స్ఫర్ చేశారని గుర్తించడం జరిగింది.

సైబర్ క్రైమ్ డి.ఎస్.పి నరసింహారెడ్డి, సిబ్బందితో గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ జిల్లాకు వెళ్లి అక్కడ ఉన్నటువంటి నితిన్ దేవచంద్ భాయ్ గజేరాని ఈ నెల 27వ తేదీన పట్టుకోవడం జరిగింది. గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ జిల్లా కోర్టు అనుమతితో అక్కడి నుంచి ట్రాన్సిస్ట్ వారెంట్ పైన శనివారం కరీంనగర్ కోర్టులో హాజరు పరిచి నిందితున్ని రిమాండ్ కు తరలించడం జరిగింది..ఈ కేసులో నిందితునికి సహకరించిన వ్యక్తుల పైన గుర్తించి త్వరలో వారిని కూడా పట్టుకోవడం జరుగుతుందని వారు తెలిపారు.. నేరస్తుడిని పట్టుకొని విచారించగా వారు సూరత్ జిల్లా లో ఇన్వెస్ట్మెంట్ వ్యాపారం చేస్తునట్లు నటించి ఆర్బిఎల్ బ్యాంకు నుంచి వివిన్బి హోమ్ కేర్ పేరు పైన బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయడం జరిగిందని తెలిపాడు. బాధితులకు ఆర్బిఎల్ బ్యాంక్ అకౌంట్ నంబర్ చెప్పడం బాధితుడు ఆర్బిఎల్ బ్యాంక్ అకౌంట్ కు డబ్బులు పంపారని విచారణలో తెలిపారు.వారు ఉపయోగించిన ఆర్బిఎల్ బ్యాంక్ అకౌంట్ పైన దాదాపు 19 వరకు కేసులు ఇప్పటికే గుర్తించామని తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించినటువంటి సైబర్ క్రైమ్ డి.ఎస్.పి నరసింహారెడ్డి, ఆర్ఎస్ఐ దినేష్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది వసీం అక్రమ్, రాజేందర్, కేశవ్,అరుణ్ లను తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖాగోయల్ అభినందించారు.

# నేరాలు-దారుణాలు



### తిప్పన్నపేట గ్రామంలో

## విద్యుత్ షాక్తో వ్యక్తి దుర్మరణం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ తిప్పన్నపేట గ్రామానికి చెందిన చింతకుంట రాజ నరసయ్య తండ్రి పేరు పోశాలు 64 సంవత్సరాలు శనివారం రోజున గ్రామ శివారులోని తన వ్యవసాయ పొలం దగ్గర గల వాగులో కరెంటు వైర్ కనెక్షన్ తో చేపలు పడుతూ ఉండగా ప్రమాదవశాత్తుగా కరెంట్ షాక్ తగిలి మృతి చెందాడు అతని కొడుకు చింతకుంట రవి పిర్యాదు ఇవ్వడంతో జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## వ్యక్తి పై కేసు నమోదు

సారంగాపూర్ ప్రభాత వార్త :

మండలము లో ని పోతారం గ్రామానికి చెందిన వోడ్నాల భూమరాజు , 35 సంవత్సరాలు, పీఏసీఎస్ పోతారం సెంటర్ లో తేదీ 01102024 నుండి 31122024 మధ్య కాలంలో తాత్కాలిక ట్యాప్ ఆపరేటర్గా పనిచేస్తున్నాడు.పీఏసీఎస్ పోతారం సెంటర్ సొసైటీ సభ్యులకు తెలియజేయకుండా 11 మంది సభ్యుల రైతుల 292 క్వింటాళ్ల వడ్ల యొక్క డబ్బు ఖ్రీ. 06,78,368/ ను మోసపూరితంగా తన సొంత అవసరాల కోసం వాడుకొన్నాడు అతడు దుర్వినియోగం చేశాడని, పీఏసీఎస్ సారంగాపూర్ చైర్మెన్ ఏలేటి నర్సింహారెడ్డి లక్ష్మీ ్మదేవిపల్లి గ్రామం వాసి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దత్తాద్రి తెలిపారు

### పెంపుడు కుక్క కోసం వెళ్లి.....

## చెరువులో పడి చిన్నారి మృతి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కొత్తపల్లి మండలం రేకుర్తి పరిధిలో పెంపుడు కుక్క కోసం వెళ్లిన చిన్నారి చెరువులో పడి మృతి చెందింది. పోలీసుల కథనం వరకు వివరాలు ఇలా ఉన్నాయి. రేకుర్తి సింహాద్రి నగర్ కు చెందిన మైరాల శ్రీనిధి (11) శనివారం ఉదయం పెంపుడు కుక్కని వాకింగ్ తీసుకొని వెళ్ళింది. సమీపంలో ఉన్న చెరువులో నీళ్ల కోసం దిగిన కుక్క మునిగిపోవడంతో దానిని కాపాడేందుకు శ్రీనిధి చెరువులోకి దిగి ప్రమాదవశాత్తు నీట మునిగింది. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షి ంచి మృతి చెందినట్లు నిర్ధారించారు. బాలిక సోదరుడు శివ నాగేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు కొత్తపెల్లి స్టేషన్ ఎస్ హెచ్ ఓ వసుంధర యాదవ్ తెలిపారు.

## హత్య కేసులో నిందితుల రిమాండ్

ప్రభాత వార్త ఎలిగేడు:

ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామానికి చెందిన పూరెల్ల సాయికుమార్ ను గురువారం రాత్రి గొడ్డలి తో దాడి చేసి చంపిన ఏ వన్ నిందితుడు ముత్యం సదయ్య ఎటు ముత్యం సమత ఏ త్రీ పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన సిద్ధ సారయ్యలపై సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ తన సిబ్బందితో నిగా పెట్టగా శనివారం హైదరాబాదుకు పారిపోతున్నారని పక్కా సమాచారంతో కాట్నపల్లి వద్ద నిందితులను పట్టుకొని సెల్ ఫోన్లు రక్తపు మరకలు గల షర్టు స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ తెలిపారు హత్య జరిగిన నలభై ఎనిమిది గంటల్లో నిందితుల్ని పట్టుకున్న జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ సిబ్బందిని ఉన్నతాధికారులు ప్రశంసించారు.

## ముందస్తు తెలుగు సంవత్సర ఉగాది ఉత్సవాలు

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తు విశ్వ వసు నామ సంవత్సర ఉగాది ఉత్స వాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరంలో ప్రగతి సాధిం చాలని కోరారు. బూరెలు, పచ్చడి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్య క్రమంలో ఇన్చార్జి ప్రధానోపా ధ్యాయులు లచ్చయ్య, ఉపాధ్యాయులు జ్యోతి, మాధవి, శంకరయ్య, శ్రవణ్ కుమార్, లక్ష్మణ్, శ్రీనివాస్, విజయ్ కుమార్, వేణు, గోపాల్, సంజీవరెడ్డి, పరమేశ్వర్, శ్రీధర్, మంజు భార్గ వి, రమేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి కమిటీ సభ్యులతో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆసుపత్రిలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి నూతన భవనం గురించి అసెంబ్లీలో చర్చించానని, త్వరగా పనులు పూర్తీ చేయాలని తెలిపారు. టిజిఐఐసి అధికారులతో మాట్లాడి త్వరగా ఆక్సిజన్ ప్లాంట్ ఇన్స్టాల్ చేయాలని కోరారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్ లకు ఇబ్బంది లేకుండా చూడాలని, త్వరలో ఆరోగ్యశాఖ మంత్రి గారిని కలిసి ఆసుపత్రికి అవసరమయ్యే శానిటేషన్ స్టాఫ్ ను నియమించాలని కోరుతానన్నారు. డయాలసిస్ పేషెంట్లకు ఎటువంటి ఇబ్బంది కాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, గవర్నమెంట్ మెడికల్ కాలేజీ సూపర్డెంట్ తో మాట్లాడి బిడిఎస్ దంత వైద్యులు ఉన్నందున వారికి అవసరమయ్యే పరికరాలు అందించాలని కోరుతామన్నారు. ఈ సమావేశంలో హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ సునీత, డాక్టర్ లక్షీ  శ్రీ, డాక్టర్ వినోద్ వైద్యాధికారులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ముందస్తు ఉగాది సంబరాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని గడి ప్రాథమిక పాఠశాల యస్ఆర్ యస్ పి క్యాంప్ లో తెలుగు నూతన సంవత్సర అయిన ఉగాది పండుగ ముందస్తు వేడుకలు ఘనంగా జరిగాయి. షడ్రుచులు అయిన ఉప్పు, కారం, మామిడి, చింత పండు, బెల్లం, వేపపువ్వులతో ఉగాది పచ్చడి విద్యార్థులచే తయారు చేసి ఉగాది పచ్చడి యొక్క విశిష్టతను ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు వివరించారు. బెల్లం, తీపి, ఆనందానికి ప్రతీక, ఉప్పు జీవితంలో ఉత్సాహం రుచికి సంకేతం, వేప పువ్వు చేదు బాధ కలిగించే అనుభవాలు, చింతపండు పులుపు నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులు, పచ్చి మామిడి ముక్కలు వగరు కొత్త సవాళ్లు, కారం సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితులను అధిగమించి జీవితం సంతోషంగా గడపాలని విద్యార్థులకు వారి తల్లి దండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్ణ చందర్, సురేఖ, సుమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ముందస్తు ఉగాది వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాల లో ముందస్తు ఉగాది పండుగ వేడుకలు, ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ కేశవరావు బలిరాం పంత్ హెడ్గేవర్ గారి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, గీతా సత్సంగ్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ చీలమంతుల చత్రపతి యుగాది ప్రాశస్త్యాన్ని పిల్లలకు సవివరంగా వివరించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్త ఆర్ఎస్ఎస్ నగర శారీరక ప్రముఖ్ చిట్యాల శివ కుమార్, న్యాయవాది డాక్టర్ హెగ్డేవర్ గురించి, జన్మదినం పురస్కరించుకొని విద్యార్థులకు వివరంగా వారి జీవిత విశేషాలు చిన్నప్పటి నుండి వారికి గల దేశభక్తి మరియు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సంస్థను ఎలా స్థాపించింది అనే విషయాలు అన్నింటినీ సవివారంగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రబంధ కారిణి కార్యదర్శి వనపర్తి చంద్ర మోహన్, కోశాధికారి మరియు కరెస్పాండంట్ నీలి శ్రీనివాస్, సమితి కార్యదర్శి చెట్ పల్లి శంకర్, సహ కార్యదర్శి మంచాల జగన్, ళిళిళి జిల్లా సహ వ్యవస్త ప్రముఖ్ గట్ల శివ కుమార్, ళిళిళి నగర వ్యవస్త ప్రముఖ్ గంగుల రాజ్ కుమార్ మరియు రిటైర్డ్ అగ్రికల్చర్ ఆఫీసర్ ధోనే రాజేశ్వర్ మరియు పాఠశాల ప్రధానచారి గోపు వెంకటేష్, ఆచార్య బృందం, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం వద్ద టిడిపి కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ మానుక ప్రవీణ్ టీడీపీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు భారతరత్న బిరుదును వెంటనే ప్రకటించాలని, పార్టీ స్థాపించి కేవలం 9 నెలల్లోనే అధికారాన్ని చేపట్టిన ఘనత మన ఎన్టీఆర్ అని, అలాగే అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి చరిత్ర సృష్టించిన ఘనత ఎన్టీఆర్ కె దక్కుతుందన్నారు. రెండు రూపాయల కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు ,మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ,పక్కా గృహ నిర్మాణ పథకము, మహిళా రిజర్వేషన్ బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్ అన్ని మండలిక వ్యవస్థ రద్దు, మన రాష్ట్రంలోనే ప్రతి పల్లెలకు బస్సు సౌకర్యం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాతర్ల విజయకుమార్, గజమానంద్, గజ్జలు రాజ గణేష్, మచ్చ లక్షీ  శ్రీపతి, రాజ్యం, రాజ నరేందర్ చలిగంటి నర్సింగ్గం, నరసయ్య ఎండి రఫీ, విజయ్, తెలుగు మహిళ నాయకురాలు మల్లీశ్వరి, శాంత, కళ్యాణి, శైలజ, పద్మ రాణి, విజయలక్షి  శ్రీ, జ్యోతి, దివ్య, సోనీ శిరీష, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.




## ఉగాది కవి సమ్మేళనం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



స్వేచ్ఛ" సాహిత్య, సామాజిక సేవాసంస్థ ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళన స్థానిక శ్రీ ప్రభాకర్ స్మారక గ్రంథాలయంలో శనివారం నిర్వహించారు. స్వేచ్ఛ సంస్థ ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించి నట్టుగానే కవి సమ్మేళనం కూడా నిర్వహిస్తున్నామని, రచయితలను, కవులను ఆదరిస్తు, ప్రోత్సాహించటం అభినందనీయమని పలువురు అతిథులు అన్నారు. కవి సమ్మేనంలో పాల్గొన్న కవులు, రచ యితలు, కళాకారులు. వొటారికారి చిన్నరాజన్న, కటికొజ్వల మనోహరచారి, రావికంటి పవనకుమార్, నేకెల్లరామకృష్ణశాస్త్రి, కట్కం కవిత, ఆర్మూరు శ్యామసుంధర్, గోవర్ధన్, బాపెట్టి నరెంధర్, విద్యాసాగర్, కల్యానచారి, పాలెపు రాజేశ్వర శర్మలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరమేశ్వర్, చంద్రశేఖర్, చెన్నవిశ్వనాథం, పెండెం శివానందం, పేటబాస్కర్, చిలుకరాజ లింగం, నూనె లింబాద్రి, రుద్ర మాణిక్యం, ఛాడ శంకరయ్య, కవులు, రచయితలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనుల ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని 33 వ వార్డులో సిసి రోడ్డు పనులు శనివారం ప్రారంభమయ్యాయి. ఇట్టి పనులను ఆ వార్డు మాజీ కౌన్సిలర్ రుద్ర సుజాత శ్రీనివాస్‌లు పరిశీలించారు. సంబంధిత అధికారులు తమ వార్డులో అభివృద్ధి పనులు చేపట్టాలని, వార్డులో నీతి ఎగ్గడి లేకుండా మంచి నీటిని సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## బాధితులకు ఎల్ఓసి మంజూరు

**భీమారం, ప్రభాతవార్త** మండలంలోని మన్నెగూడెం గ్రామానికి చెందిన జమ్మికుంట మహేందర్ రెండు కిడ్నీలు చెడిపోగా, కిడ్నీ మార్పిడి ఆపరేషన్ నిమిత్తం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా 24 గంటలోపు రూ. 2 లక్షల 50 వేల విలువ గల ఎల్ఓసి, కిడ్నీ దాతకు రూ.2 లక్షల 50 వేల విలువగల ఎల్ ఓ సి లను మంజూరు చేయించారు. ఎల్ఓసి మంజూరు కి కృషిచేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**గోదావరిఖని, ప్రభాతవార్త.** మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ అన్నారు. గోదావరిఖని పట్టణంలో పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముస్లిం ఫోటో వీడియో గ్రాఫర్ల కొరకు రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి దీక్షను విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఇర్ఫాన్, జిల్లా కోశాధికారి అల్లం సతీష్, తాజొద్దీన్, బాషుమియా, ఇమ్రాన్, అలీ, బాబా, అజ్జు, సుబ్రహ్మణ్యం, మహేష్, కిషోర్, కొత్తూరు, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం వద్ద టిడిపి కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ మానుక ప్రవీణ్ టీడీపీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు భారతరత్న బిరుదును వెంటనే ప్రకటించాలని, పార్టీ స్థాపించి కేవలం 9 నెలల్లోనే అధికారాన్ని చేపట్టిన ఘనత మన ఎన్టీఆర్ అని, అలాగే అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి చరిత్ర సృష్టించిన ఘనత ఎన్టీఆర్ కె దక్కుతుందన్నారు. రెండు రూపాయల కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు ,మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ,పక్కా గృహ నిర్మాణ పథకము, మహిళా రిజర్వేషన్ బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్ అన్ని మండలిక వ్యవస్థ రద్దు, మన రాష్ట్రంలోనే ప్రతి పల్లెలకు బస్సు సౌకర్యం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాతర్ల విజయకుమార్, గజమానంద్, గజ్జలు రాజ గణేష్, మచ్చ లక్షీ  శ్రీపతి, రాజ్యం, రాజ నరేందర్ చలిగంటి నర్సింగ్గం, నరసయ్య ఎండి రఫీ, విజయ్, తెలుగు మహిళ నాయకురాలు మల్లీశ్వరి, శాంత, కళ్యాణి, శైలజ, పద్మ రాణి, విజయలక్షి  శ్రీ, జ్యోతి, దివ్య, సోనీ శిరీష, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



# సిరిసిల్ల వార్త

## అసత్యపు ఆరోపణలు చేస్తే ఊరుకోను

*..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..*

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపిటిసి బైరినేని రాము శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ సోషల్ మీడియాలో తన పై వచ్చిన తప్పుడు ఆరోపణలపై తీవ్రంగా మండిపడ్డారు.అసత్యపు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోనని చట్టపరంగా ముందుకు వెళ్తానని హెచ్చరించారు.తప్పు చేశాననే ఆధారాలుంటే తీసుకురండి,నిజనిర్ధారణ చర్చకు సిద్దం అని సవాల్ విసిరారు.వ్యక్తిగత ఆరోపణలు చేసి మానసికంగా కృంగదిసే ప్రయత్నం కొందరు బిఆర్ఎస్ నాయకులు చేస్తున్నారని మండిపడ్డారు.గ్రామ ప్రజలకు ఎంత సేవ చేశానో వారిని అడిగితే చెప్తారని అన్నారు.ప్రభుత్వ హయంలో



పేదల భూములు అన్యాయంగా గుజుకొని ఇబ్బందులు పెట్టింది మీరు అని అన్నారు.మరోసారి అవాకులు,చెవాకులు పేలితే సహించేది లేదు అని అన్నారు.ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మునిగేలా రాజు,మండల బీసీ సెల్ ప్రెసిడెంట్ మల్లేష్ యాదవ్,హ్యూమన్ రైట్స్ జిల్లా ప్రెసిడెంట్ భరత్ గౌడ్,జలంధర్ రెడ్డి,చరణ్ యాదవ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా ముందస్తు ఉగాది సంబరాలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



ముందస్తు ఉగాది పర్వదిన సంబరాలు శనివారము గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగాయి. ఉగాది పర్వదినం పురస్కరించుకొని పచ్చడి తయారు చేసి విద్యార్థులకు అందజేశారు. తెలుగు సంవత్సరాది ఉగాది విశిష్టతను విద్యార్థులకు వివరించారు. పచ్చడి తయారు చేసే విధానాన్ని అవగాహనపరిచారు. తెలుగు సంవత్సరాది తెలుగు నెలలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బోయన్న గారి నారాయణ మాట్లాడుతూ ఉగాది ఎందుకు జరుపుకుంటాము తెలుగు క్యాలెండర్ గూర్చి వివరిస్తూ, పచ్చడిలో ఉండే షడ్రుచులను తెలియజేసి, అదే రీతిలో జీవితంలో కష్టసుఖాలు అన్నింటినీ ఆస్వాదించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తాడురి సంపత్ కుమార్, మారేపల్లి రాజు,గుడికాడి కొమురయ్య, శనిగరం నారాయణ, అజ్మీర కవిత, జడల విజయశ్రీ లతోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పోతుగల్ వ్యవసాయ సాకార సంఘం సర్వసభ్య సమావేశం.

*.ముస్తాబాద్,ప్రభాతవార్త.*



సిరిసిల్ల :ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని పోతుగల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ తన్నీరు బాపురావు అధ్యక్షతన సంఘం కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి డైరెక్టర్లు, సంఘ సభ్యులు, రైతులు పాల్గొని సంఘ ఖర్చులు, అభివృద్ధి సభలో సీఈవో కృష్ణ సభ్యులకు చదివి వినిపించారు.వారు మాట్లాడుతూ.రైతుల, సంఘ సభ్యుల సాకారంతో సంఘం ముందుకు సాగుతుందన్నారు.. ప్రతి రైతు సోదరులకు సహాయ సహకార సంఘం తరఫున సేవలు అందించబడతాయని తెలిపారు. పోతుగల్ ప్రాథమిక సహాయ సహకార సంఘం ప్రథమ స్థానంలో ఉన్నందున రైతులందరికీ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*బీబీనగర్, మార్చి 29 ప్రభాతవార్త:*

తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతోపాటు కొండమడుగు బ్రాహ్మణపల్లి జియాపల్లి తదితర గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. కొండమడుగు గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నే సంజీవరావు మాట్లాడుతూదివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 43 సంవత్సరాల క్రితం పార్టీని స్థాపించారని తెలిపారు. తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలి

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*



.సిరిసిల్ల పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ అధ్యక్షతన మహాజనసభ సర్వసభ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప హాజరయ్యారు.ఈ సందర్భంగా ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ మాట్లాడుతూ జిల్లా సహకార బ్యాంకులకు,రైతులకు వారిదిగా సహకార సంఘాలు పనిచేశాయని పేర్కొన్నారు..ఏఎంసీ చైర్మన్ వెలుముల స్వరూప మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఐకెపి మహిళాలకు,సహకార సంఘాలకు సగం, సగం కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలు అప్పగించేలా ప్రయత్నిస్తానని సభకు ముఖంగా తెలిపారు.అనంతరం సిరిసిల్ల ప్యాక్స్ ఆద్వర్యంలో మంజూరైన సుమారు రూ.56 లక్షల దీర్ఘకాలిక రుణాల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల తిలీది చేర్మేన్ వెలుముల స్వరూప,ఫ్యాక్స్ వైస్ చేర్మేన్ ఎగుమామిడి,వెంకట రమణా రెడ్డి,డైరెక్టర్లు,గడీల సురేశ్,వెన్నమనేని శ్రీధర్ రావు,బండి దేవేందర్ యాదవ్,బైరి ప్రభాకర్,సత్తు వెంకట్ రెడ్డి,పన్యాల ప్రమీల,శనిగరపు లక్షి ్మ,కొమ్మెట పర్శయ్య,భానవత్ గన్యానాయక్,రైతులు తదితరులు పాల్గొన్నారు..

## నేను బి సి బిడ్డనే నాకు ఆత్మభిమానం ఉంది

### సోషల్ మీడియాలో వస్తున్నా వీడియోను మరోలా చూడకండి,,,,భూత శ్రీనివాస్ మండల అధ్యక్షులు

*వీర్నపల్లి ప్రభాత వార్త*



నేను బి సి బిడ్డనే నాకు ఆత్మభిమానం ఉంది రెడ్డీలు మనలను తొక్కేయ్యడం ఏంటి నాకు కే కే మహేందర్ రెడ్డికి మంచి స్నేహపూర్వక సం బ ంధాలు ఉన్నాయి జై బాపు, జై భీ మ్, జై సంవిధాన్ కార ్యక్రమమనికి నేను అధ్యక్షత వహించడం జరిగింది ఈ సవ ుయ ంలో నేను మాట్లాడ ుతుండాగ సమావేశానికి సంబ దించిన విషయమై మహేందర్ రెడ్డి చేసిన సూచనను నేను గమనించలేదు అనుకోకుండా కాలు తగిలింది ఇట్టి విషయంపై సోషల్ మీడియాలో వస్తున్నా విషయాన్నీ ప్రజలు అన్యదా మరచిపోవాలి రాష్టంలో 42 శాతం బి సి రిజర్వేషన్ కోసం మద్దతు తెలిపిన మహేందర్ రెడ్డి పై సోషల్ మీడియాలో వస్తున్నా వదంతులను బి సి లు వ్యక్తిగతంగా చూడవద్దని వీర్నపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్ గౌడ్ ప్రజలను కోరడం జరిగింది

## రైతులందరూ అప్రమత్తంగా ఉండాలి.

*తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*



.తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి లో సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప ప్రారంభించి,పశువులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు.పశువులకు ఇచ్చే వాక్సినేషన్ ను సకాలంలో ఇప్పించి వ్యాధుల బారిన పడకుండా రైతులు జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు.ఉచిత పశు వైద్య శిబిరాలను కచ్చితంగా ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింగం గౌడ్,డైరెక్టర్ లు ఇట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఆరేపల్లి బాలు,గుగ్గిల రాములు,ఆడెపు జగన్,దుబాల వెంకటేశం,నక్క నరసయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ,నాయకులు గుగ్గిళ్ల శ్రీకాంత్ గౌడ్,మునిగల రాజు,గుగ్గిల భరత్,గుగ్గిల్ల అభినయ్ గౌడ్,నాయకులు తదితరులున్నారు..

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

*వీర్నపల్లిప్రభాత వార్త*



బాబాయి చెరువు తండా గ్రామ ప్రజలు ముందుగా మండల బంజారా ప్రజలకు తెలుగు విశ్వావాసు నామ నూతన సంవత్సరా శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామంలో గొర్ బోలీ భాషను రాజ్యాంగంలోని 8 షెడ్యూల్లో చేర్చడానికి అసెంబ్లీలో ఆమోదం తెలిపినందుకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సంతోష్ నాయక్ అధ్వర్యంలో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి,మంత్రుల చిత్ర పటానికి శనివారం రోజు పాలభిషేకం చేసారు ఈ కార్యక్రమంలో ఏ ఎం సి డైరెక్టర్ మదన్ లాల్ నాయక్ మాజి సర్పంచ్ భూక్య లక్షీ ్మ ఉక్లనాయక్,మాజి ఏ ఎం సి డైరెక్టర్ సంతోష్ నాయక్, మండల నాయకులు భూక్యా సంతోష్ నాయక్, భూక్యా గాజన్ లాల్ నాయక్,పెద్ద రాజు నాయక్, అజ్మీర గోవింద్ నాయక్, ప్రకాష్ నాయక్,ఎఫ్ ఏ రాజు, రామ్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు విశ్వవాసు నామ ఉగాది పండుగ శుభాకాంక్షలు

*బి ఎస్పీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్,*

,వీర్నపల్లి ప్రభాత వార్త మండలంలోని గర్జనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజు తెలుగు విశ్వవాసు నామ నూతన సంవత్సరా ఉగాది సంబరాలు జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులు అన్ని రుచులతో ఉగాది పచ్చడి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్, పాఠశాల ఉపాధ్యాయులు కముటం శేఖర్, లావణ్య, అంగన్వాడి టీచర్ నలిమేటి సుశీల, వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

## బంజారా గ్రామైక్య సంఘం నూతన కమిటీ ఎన్నిక

*వీర్నపల్లి ప్రభాత వార్త*

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం బాబాయ్ చెరువు తండా గ్రామంలో శనివారం రోజు బంజారా గ్రామైక్య సంఘం నూతన కమిటీని మండల ఏపీఎం నరసయ్య ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది ఇట్టి గ్రామైక్య సంఘానికి నూతన అధ్యక్షురాలుగా భూక్య రజిత, ఉపాధ్యక్షురాలు బనోత్ కళ,కార్యదర్శి రజిత, కోశాధికారి స్వప్న, ఇట్టి కార్యక్రమంలో గ్రామంలోని వివిధ సంఘాల అధ్యక్షురాలు, సభ్యురాలు, మండల సి సి శంకర్, మాజీ సర్పంచ్ లక్షి ్మ, గ్రామ పెద్ద మనుషులు మహిళా సంఘాలు సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది

# వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**

**మెట్ పల్లి, ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి అభివృద్ధి కమిటీతో శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే సంజయ్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి నూతన భవనం గురించి అసెంబ్లీలో చర్చించానని, త్వరగా పనులు పూర్తి చేసి, మెట్ పల్లి ప్రాంత ప్రజలకు అందుబాటులో తేవాలని కోరడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో మందుల కొరత ఉండటంతో వెంటనే ఉన్నతాధికారులతో ఫోన్ లో మాట్లాడి వెంటనే మందుల కొరత లేకుండ చూడాలని కోరారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీల సంఖ్య పెరిగేలా, గర్భిణులకు తగిన సూచనలు ఇచ్చి నార్మల్ డెలివరీల సంఖ్య పెరిగేలా చూడాలని వైద్యులకు సూచించారు. మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యులని కేటాయించాలని జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ ను కోరినట్లు తెలిపారు. నూతన ఆస్పత్రి పనులు రెండు మూడు



నెలల్లో ప్రారంభం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మోహన్, ఆసుపత్రి సూపరింటెండెంట్ సాజిద్ అహ్మద్, వైద్యులు అమరేశ్వర్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవిలో నీటి సమస్య రాకుండా చూడాలి

**-అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి -అధికారులు కాంట్రాక్టర్లు సమన్వయంతో పని చేయాలి ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



వేసవిలో నేటి సమస్య రాకుండా అధికారులు

ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలో నీ కలెక్టరేట్ స్టేట్ చాంబర్లో ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా అధికారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ముందస్తు సమ్మర్ ప్లానింగ్ మిషన్ భగీరథ వాటర్ ను ఇంటి ఇంటికి అందించాలి, అలాగే రోడ్ల మరమ్మత్తులు సిసి రోడ్ల మరమ్మత్తులు పెండింగ్లో ఉన్నటువంటి పనులను దృష్టిలో ఉంచుకొని పూర్తిస్థాయిలో పనిచేయాలని అధికారులను సూచించారు. జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్, జిల్లా వివిధ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని చెప్పారు. ఇట్టి సమావేశంలో డి ఆర్ డి ఓ రఘువరన్, ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీనివాస్, మిషన్ భగీరథ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్, ఈ పి ఆర్ ఓ, మరియు డిపిఓ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఘనంగా నివాళులర్పించిన ఎస్సీ కమిషన్ ఛైర్మన్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

సింగరేణి ఆర్జీ 1 జిఎం ఆఫీస్‌లో ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ (1630 /1982) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి శనివారం ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ గంగారపు లింగమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, కొంకటి లక్ష్మీనారాయణ, లీలా దేవి, జిల్లా శంకర్ బాబు నాయక్ సందర్శించి, పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ సింగరేణిలోని అన్ని ఏరియాల జిఎం కార్యాలయాల ముందు అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని సి అండ్ ఎండికి సూచించామని, అందుకు సింగరేణి ప్రధాన గుండెకాయ లాంటి ఆర్జీ 1 జిఎం కార్యాలయం



ముందు అంబేద్కర్ విగ్రహాన్ని స్థాపించిన ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ సహకరించిన స్థానిక యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. దళిత ఉద్యోగుల హక్కుల రక్షణకు అసోసియేషన్ అండగా ఉండాలని, యాజమాన్యం సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్, డిజిఎం కిరణ్ కుమార్, అసోసియేషన్ ముఖ్య సలహాదారులు పులి మోహన్, నాయకులు ఆరేపల్లి రాంచందర్, బడికెల కృష్ణ, దేవేందర్, అనిల్, గడ్డం శంకర్, జనగామ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణములోని దేవి శ్రీ గార్డెన్స్ లో పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొని, ప్రార్థనలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల మత తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు కలిసి ఉంటున్నాం అంటే కారణం భారత దేశ అంబేద్కర్ రాజ్యాంగం...మానవ సేవ మాధవ సేవ అనే విధంగా అందరికీ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటా అన్నారు..తెలంగాణ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీ లకు అండగా కాంగ్రెస్ సర్కార్..వచ్చే నెల నుండి రేషన్ కార్డు ఉన్న అందరికీ సన్న బియ్యం పంపిణీ.రాష్ట్రం లో సంక్షేమం అభివృద్ధి ద్యేయంగా పనిచేస్తున్నాం.. రంజాన్ ఉప వాస దీక్షల సందర్భంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ మత సామరస్యానికి ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ మధు సుధన్, కమిషనర్ స్పందన ఎమ్మార్వో రామ్మోహన్, నాయకులు గిరి నాగభూషణం, గోలి శ్రీనివాస్, ఆడువల లక్ష్మణ్, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, క్యాదాసు నాగయ్య, క్యాదాసు నవీన్ ,ఆమీన్, మొయిన్ ,మతిన్, సుధాకర్, కూసరి అనిల్ ,డిష్ జగన్, ఆరిఫ్, ప్రభాత్, రంగు మహేష్, శేఖర్, రాజు, ధూమల రాజ్ కుమార్, రహీం, చాంద్ పాషా, మైనార్టీ నాయకులు, అధికారులు, లు పాల్గొన్నారు.





## పొలాస ఫిల్టర్ బెడ్ మరమ్మతుల పనులను పరిశీలించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ గ్రామం పొలాస లో గల ఫిల్టర్ బెడ్ వినియోగం లోకి తీసుకువచ్చే సమయంలోనే రాష్ట్రం ఏర్పడడం నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భగీరథ వాటర్ సప్లై స్కీం ద్వారా రాష్ట్రం అంత నీరు అందించాలని సంకల్పించడం తో నిర్మాణం పూర్తి అయినప్పటికీ సి.పి.డబ్ల్యూ.ఎస్ స్కీం లో గల అన్ని వినియోగం నిలిపివేశారు రాష్ట్రంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన తరువాత పార్లమెంట్ ఎన్నికల ముందు సి .పి .డబ్ల్యూ .ఎస్ స్కీముకు సంబంధించి జగిత్యాల నియోజకవర్గం లో పొలాస బీర్పూర్ రాయికల్ ఈ మూడు స్కీమ్స్ వినియోగం లేకపోవడంతో మళ్లీ రెస్టరేషన్ కావడానికి మరమ్మతులకు నిదులు అవసరమని భావించి మరమ్మత్తులతో పాటుగా గతంలో క్లోరినేషన్ కేవలం లిక్విడ్ క్లోరినేషన్ ఉండే దానిని గ్యాస్ క్లోరినేషన్ గా మార్చడం జరిగింది గ్యాస్ క్లోరినేషన్ ద్వారా నీటిని శుద్ధి చేయాలని మరమ్మతులు అంచనా వేస్తే 3 స్కీమ్స్ కి సంబంధించి 14 కోట్లు అవుతుందని అంచనా వేయడంతో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో జగిత్యాల నియోజకవర్గంలో భవిష్యత్తు లో త్రాగునీటికి సమస్య నివారణకు 14 కోట్ల రూపాయలు మంజూరు చేశారు14 కోట్లలో 5 కోట్ల 30 లక్షల రూపాయలు పొలాస ఫిల్టర్ బెడ్ క్లోరినేషన్ పైపు లైన్ లింక్ పైప్ లైన్ ఇతర మరమ్మతులకు కేటాయించారు పూర్తిగా కల్లెడ గ్రామం వరకు నీటి సరఫరా జరిగే విదంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు జగిత్యాల నియోజకవర్గం లోని ఫిల్టర్ బెడ్ పనుల మరమ్మత్తులకు 14 కోట్ల నిధులు కేటాయించినందుకు ప్రభుత్వం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన పట్టభద్రులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు గాజంగి నందన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జున్ను రాజేందర్ అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ రాముల గంగాధర్ మాజీ సర్పంచ్ చంద రాధకిషన్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గ అధ్యక్షుడు స్వామి రెడ్డి విజయ్ సందీప్ మధు కాంగ్రెస్ నాయకులు వేణు గ్రామ శాఖ అధ్యక్షుడు మిల్కురి శంకరయ్య పొలాస పొళేశ్వర స్వమి దర్నోని వెంకటేష్ మాజీ ఉప సర్పంచ్ మైనార్టీ నాయకులు షాహీద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి లక్ష్మణ్ వివిధ హోదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ బీర్ పూర్ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న జిల్లా జడ్జి

**బీర్‌పూర్ ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానము జగిత్యాల జిల్లా జడ్జి నీలిమ దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. డిస్టిక్ జడ్జి కి ఆలయ అర్చకులు, అధికారులు దేవస్థానం పక్షాన వేదమంత్రాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వచనం ఇచ్చిన తదుపరి దేవస్థానం పక్షాన స్వామి వారి శేష వస్త్రం ప్రసాదించి సన్మానించినట్టు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు పెద్ద సంతోష్ ఆచార్యులు, మధు కుమార్ ఆచార్యులు, దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ రఘు, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, మరియు ఆలయ అటెండర్ వెంకటేష్ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో సత్తా చాటిన జిల్లా క్రీడాకారిణి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

ఈ నెల 20 నుంచి 27వ తేదీ వరకు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బిలాస్పూర్‌లోని బిఆర్ యాదవ్ బహతరై ఇండోర్ స్టేడియంలో జరిగిన ఖేలో ఇండియా అండ్ ఫెడరేషన్ కప్ ఉషూ జాతీయ స్థాయి పోటీలో పెద్దపల్లి జిల్లాకు చెంది!!న ఒడ్డేపల్లి నవీన (షైనీ) తన సత్తాను చాటింది. జాతీయ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి రెండు పథకాలను సాధించి జాతీయ పోటీల్లో పెద్దపల్లి జిల్లా పేరును అగ్రస్థానంలో నిలబెట్టింది. ఫెడరేషన్ కప్ సీనియర్ విభాగంలో రెండు విభాగాల్లో పాల్గొని అత్యంత ప్రదర్శన చూపి ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించింది. టౌలు ట్రెడిషనల్ ఈవెంట్ వింగ్ చున్ విభాగంలో సిల్వర్ మెడల్, అదేవిధంగా ఫ్లెక్సిబుల్ వెపన్ విభాగంలో బ్రౌన్జ్ మెడల్, ఖేలో ఇండియా వూషూ సీనియర్ మహిళా లీగ్ స్ట్రాటెజిజియన్ ఈవెంట్‌లో జాతీయ స్థాయిలో 6వ ర్యాంక్ సాధించింది. ఉషూ క్రీడలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో జాతీయస్థాయిలో మెడల్ రావడం ఇదే మొదటిసారి.

# పారమితలో ఘనంగా ఉగాది రంజాన్ వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ మంకమ్మ తోటలోని పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో ముందస్తు ఉగాది రంజాన్ వేడుకలు ఘనంగా శనివారం నిర్వహించారు కార్యక్రమాన్ని పారమిత పాఠశాలల డైరెక్టర్ ప్రసూన ప్రసాదరావు ప్రారంభించారు. ఈ కార్యక్రకంలో చిన్నారులు ఉగాది ప్రాధాన్యతను తెలియజేసే క్రమంలో షడ్రుచులతో కూడిన పచ్చడిని స్వయంగా తయారు చేసి అందరికి పంచి ఆ పచ్చడి యొక్క గొప్పతనాన్ని వివరించారు. ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ స్నేహ భావానికి ప్రతీకగా నిర్వహించారు. చిన్నారులు కురాన్ యొక్క ప్రత్యేకతను వివరించారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్ర మాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు స్నేహితులకు పట్టణ ప్రజలకు, తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు విశ్వావసునామ సంవత్సర శుభాకాంక్షలు, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, వినోదరావు, ప్రధానోపాధ్యాయుడు కవిత ప్రసాద్, బాలాజీ, ప్రశాంత్ సమన్వయ కర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భగవతి,అర్విన్ ట్రీలో ముందస్తు ఉగాది వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

విశ్వావసు నామ నూతన సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని భగవతి, అర్విన్ ట్రీ పాఠశాలలో ముందస్తు ఉగాది సంబరాలను శనివారం నిర్వహించుకున్నారు. కార్యక్రమాన్ని పాఠశాల ఛైర్మన్ బి. రమణ రావు, కరెస్పాండెంట్ బి. విజయలక్ష్మి అమ్మవారి ముందు దీప ప్రజ్వలనతో ప్రారంభించారు. విద్యార్థులు ఉగాది పర్వదినం, సంస్కృతీ,సాంప్రదాయాలను గురించి వివ రించారు. నృత్యాభినయంతో విద్యా ర్థులు ఉగాది ప్రాముఖ్యతను ప్రదర్శించగా , జీవితంలోని కష్ట సుఖాలు , సుఖ దుఃఖాలు , ఎన్నో అనుభవాలు , మరెన్నో అనుభూతుల కలయికల సమ్మేళనమే ఉగాది పచ్చడి షడ్రుచుల సమ్మేళనం అని , ఆరు రుచుల గొప్పదనాన్ని చాలా చక్కగా వివరించారు. రమణ రావు మాట్లాడుతూ ఉగాది మన తెలుగు వారి నూతన సంవత్సరాది అని తెలిపారు. సంస్కృతీ సాంప్రదాయాల కలబోతలే మన పండగల విశిష్టత అని తెలియచేశారు. షడ్రుచుల ఉగాది పచ్చడిని ఎంతో భక్తి శ్రద్ధలతో సేవించి జీవితంలోని సుఖ దుఃఖాలను సమానంగా స్వీకరించాలని తెలియచేశారు. సాంప్రదాయ వేషధారణలో వచ్చిన విద్యార్థులను అభినందిస్తూ అందరికీ విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.




## అచీవర్స్‌లో ఘనంగా ఉగాది ఉత్సవాలు

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:



కరీంనగర్ కోతి రాంపూర్ లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఉగాది వేడుకలను చాలా ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా పాఠశాల డైరెక్టర్ సి. హెచ్ .వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉగాది పచ్చడి యొక్క విశిష్టత,ఉగాదితో జీవితానికి ఎంతో ముడిపడి ఉందన్నారు. జీవితం తీపి ,చేదు కలయికల సంఘమమని తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సి. హెచ్. పల్లవి మాట్లాడుతూ ఉగాది ప్రాముఖ్యత పండుగ జరుపుకునే పద్ధతిని వివరించారు .ఈ సందర్భంగా విద్యార్థులకు కవితల పోటీలు ,పాటల పోటీలు, చిత్రలేఖన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

మానకొండూర్, ప్రభాతవార్త:



మండల పరిధిలోని అన్నారం గ్రామ మాజీ సర్పంచ్ బోట్ల కిషన్ తల్లి ఇటీవల మృతి చెందింది. ముంజంపల్లి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త బత్తిని సాగర్ గౌడ్ ను, లక్ష్మీ పూర్ గ్రామంలో రాపాక రాజేశ్వర్ భార్య అనారోగ్యంతో మృతి మృతిచెందగా, వేగురుపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శనివారం పరామర్శించి సానుభూతి తెలిపారు. వీరి వెంట మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్, మాజీ సర్పంచులు దేవ సతీష్ రెడ్డి, రామంచ గోపాల్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్, ఎడ్ల సతీష్, గుర్రం కిరణ్ గౌడ్, రాయికంటి కిరణ్, పురం అనిల్, కనుకుట్ల అభిలాష్, నందగిరి మల్లయ్య, పున్నం మల్లయ్య, నెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ స్కూల్‌లో ఘనంగా ముందస్తు ఉగాది

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



నగరంలోని స్థానిక కట్టారాంపూర్ 11వ డివిజన్లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో శనివారం ముందస్తు ఉగాది పండుగ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ దంపతులు గున్నాల అర్చన క్రాంతి కుమార్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసినటువంటి అమ్మవారి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం అందరూ కలిసి షడ్రుచులతో తయారుచేసిన ఉగాది పచ్చడి విద్యార్థులందరికీ పంచారు. గున్నాల క్రాంతి కుమార్ విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక బృందనికి అందరికీ విశ్వావసు నామ తెలుగు సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## ఉగాది పండుగకు సిద్ధమైన మహాశక్తి దేవాలయం

### హాజరుకానున్న కేంద్ర సహాయ మంత్రి బండి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ చైతన్యపురిలోని మహాదుర్గ, మహాలక్ష్మి , మహాసరస్వతి అమ్మ వార్ల దివ్య క్షేత్రం మహాశక్తి దేవాలయం తెలుగు నూతన సంవత్సర ఉగాది వేడుకలకు సిద్ధమైంది. తెలుగు నూతన సంవత్సరం ఉగాది వేడుకలను పురస్కరించుకొని మహాశక్తి దేవాలయానికి కరీంనగర్ జిల్లాతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి తరలివచ్చే అశేష భక్తులకు కనువిందు చేసేలా అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణతో పాటు దేవాలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు విద్యారణ్య భారతి స్వామి వారి ఆశీస్సులతో ఆదివారం రోజున ఉగాది పండుగను పురస్కరించుకుని దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరగనున్నాయి. ఉదయం 4:30 గం.లకు శ్రీ మహాదుర్గ,శ్రీ మహాలక్ష్మి ,శ్రీ మహా సరస్వతి అమ్మవార్లకు అభిషేకం అనంతరం అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ చేపట్టనున్నారు. దేవాలయంలో జరుగునున్న పంచాంగ శ్రవణ కార్యక్ర మానికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరుకానున్నారు.

# కరీంనగర్ వార్త

## డా.బంగారి రజనీ ప్రియదర్శినికి

## అత్యుత్తమ వైద్య సేవా పురస్కారం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



ఇన్ఫర్టిలిటీ వైద్య విభాగంలో అత్యుత్తమ సేవలు అందిస్తున్నందుకు రాధే గ్రూప్ వారి డాక్టర్స్ ఎక్సెలెన్స్ అవార్డ్ 2025 ను హైదరాబాద్ గచ్చిబౌలి లోనీ టి హబ్ లో మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు చేతులమీదుగా, డా.బంగారి రజనీ ప్రియదర్శిని అందుకున్నారు. ఈ సందర్భంగా కరీంనగర్‌రెనే హాస్పిటల్‌డా.రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ ఈ అవార్డు రావడం చాల సంతోషంగా ఉందన్నారు. నేడు సమాజంలో పిల్లలు పుట్టకపోవడం అనేది అతి ముఖ్యమైన సమస్యగా మారిందని తెలిపారు. ప్రతి సంవత్సరం పది మంది దంపతులకు రజనీ ఫెర్టిలిటీ సెంటర్ ద్వారా ఉచిత ఇన్ఫెర్టిలిటీ వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. ఇలాంటి అవార్డ్స్ అందుకోవడం ద్వారా తన బాధ్యత ఇంకా పెరిగిందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణా వైద్య సమాజానికి ఉపయోగపడే విధంగా చేపట్టే ప్రతి కార్యక్రమానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ అవార్డు సాధించిన డాక్టర్ రజినినీ, ఐఎంఎ కరీంనగర్ శాఖ అధ్యక్షుడు డా. ఎనమల్ల నరేష్ కుమార్, కార్యదర్శి నవీన్ కుమార్, కోశాధికారి విజయ్ కుమార్, తెలంగాణా మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.రాజ్ కుమార్, రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ ప్రో.డా బంగారి స్వామి శుభాకాంక్షలు తెలిపారు.

## మిగతా అధికారులు ఎందుకు రాలేదు..?

### -శ్రీనివాస్ నగర్‌లో తూ.. తూ..

### మంత్రంగా పౌరహక్కుల దినోత్సవం

మానకొండూర్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని శ్రీనివాస్ నగర్ గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో శనివారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. పౌరహక్కుల దినోత్సవం లో రెవెన్యూ అధికారి కవ్వంపల్లి రాములు, పంచాయతీ కార్యదర్శి అనిత పాల్గొన్నారు. పౌర హక్కుల దినోత్సవం పై రెవెన్యూ అధికారి రాములు అవగాహన కల్పించారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న పౌర హక్కుల దినోత్సవం లో రెండు శాఖల అధికారులు తప్ప మిగతా శాఖ అధికారులు ఎందుకు రాలేదని దళిత నాయకులు ఆరోపించారు. ప్రభుత్వం పౌర హక్కు దినోత్సవం పై గ్రామాలలోని దళితుల కు అవగాహన కల్పించవలసిన అధికారులే కార్యక్రమానికి డుమ్మా.. కొట్టే అధికారులపై జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమాన్ని తూతూ మంత్రంగా నిర్వహించి ముగించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్సిపల్ అధికారులను అభినందించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ మున్సిపాలిటి ఆస్తి పన్నుల వసుళ్లలో టాప్ గా నిలిచి, 15వ ఆర్థిక సంఘం నిధులకు కూడా అర్హత సాధించినందుకు శనివారం హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి మున్సిపల్ అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తో పాటు మిగతా సిబ్బందిని ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం సుమారు 30 లక్షల రూపాయలు ఎక్కువగా వసూలు జరిగాయని, ఇందు కోసం కృషి చేసిన అధికారుల కృషి బేష్ అని అన్నారు. ఆస్తి పన్నుల వసూలులో గత సంవత్సరం కంటే 12.09 శాతం ఎక్కువగా 100 శాతం పన్నులు వసూలు చేసి, రాష్ట్రంలోనే ఆస్తి పన్నుల వసూలులో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలవడం నిలిచిందని అన్నారు. తద్వారా 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలకు పూర్తి స్థాయి అర్హతలు సాధించడం జరిగిందని అన్నారు. గతంలో 2 కోట్ల 64 లక్షలు వసూలు చేయగా, ఆర్థిక సంవత్సరం వారం రోజుల ముందుగానే 100 శాతం సాధించి 2 కోట్ల 91లక్షలు వసూలు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, గందె శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, కిషన్ రావు, జవాన్లు సుధీర్, రాజు, కుమార్, రమేష్ తదితరులు



పాల్గొన్నారు.

**- మృతుల కుటుంబాలకు చెక్కు అందజేసిన ఎమ్మెల్యే....**

ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ ప్రమాద భీమా కింద నాలుగు లక్షల రూపాయల చెక్కులను శనివారం హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, సింగిల్ విండో అధ్యక్షులు ఎడవల్లి కొండాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ రాజేశ్వరరావు, టిఆర్ఎస్ నాయకులు గందె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండాకాలంలో నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

ఎండలు తీవ్రతరం అవుతున్నాయని, నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలలోని 60 వార్డులకు, 107 గ్రామాలకు ఎలాంటి నీటి సమస్య రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులు తీసుకోవాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ కేసి క్యాంపు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం మొదలుపెట్టిందే నీళ్లు, నిధులు, నియామకాల కోసమని, తెలంగాణ ఏర్పాటు తర్వాత ప్రజలకు ఎలాంటి నీటి సమస్య ఉండకూడదని, ఒకవైపు కాళేశ్వరం లాంటి మహత్తరమైన ప్రాజెక్టు కట్టి మరోవైపు మిషన్ కాకతీయతో తెలంగాణ రైతులకు నీళ్లు అందించిన ఘనత కేసిఆర్ దేనని అన్నారు. తాగునీటి సమస్యను పూర్తి స్థాయిలో నిర్మించాలని, మిషన్ భగీరథతో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీళ్లు అందించి ప్రజల దాహార్తిని తీర్చిన మహనీయుడని అన్నారు. 60 ఏళ్ల పాలనలో నీళ్ల కోసం గోసపడ్డ తెలంగాణ ప్రజలకు కాళేశ్వరం కట్టి దేశంలోనే అత్యధిక వరి పండించే రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దారని అన్నారు. తెలంగాణ



మొత్తాన్ని సస్యశ్యామలం చేసి రైతును రాజు చేసిన ఘనత కూడా కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏనాడు ప్రజలకు నీటి సమస్య రాలేదని, ఇప్పుడు కూడా అలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని అన్నారు. నియోజకవర్గంలో ఏయే ప్రాంతాలలో నీటి సమస్య ఎక్కువ ఉందో ఆ ప్రాంతాలను గుర్తించి వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులకు సూచించారు. నీటి ఎద్దడి ఉండే ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ప్రతిరోజు నీటి సమస్యపై అధికారులు ఆరా తీస్తూ నీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటిని అందించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ డిఈ బాలరాజు, ఏఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే విద్యార్థులకు విజయం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

విద్యార్థులకు నైతిక విలువలతో పాటు విద్య చాలా అవసరమని, విద్య ద్వారా విజయాలను నమోదు చేయడమే కాకుండా జీవితంలో సుస్థిరమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ లో ఎస్ఆర్ కన్వెన్షన్ లో "ఆనందోత్సవ్" పేరుతో ఏర్పాటు చేసినటువంటి ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సరస్వతి దేవికి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని తల్లిదండ్రులను సంతృప్తి పరచాలని వారు చెప్పారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు గత 35 సంవత్సరాలుగా విద్యారంగానికి ఎనలేని సేవలు చేయడమే కాకుండా ఎంతో మంది విద్యార్థులకు అత్యుత్తమ భవిష్యత్తును అందించి విద్యారంగానికి దిక్సూచిగా నిలుస్తున్నాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని తెలుపుతూ విద్యార్థులకు కావలసినటువంటి అన్ని వనరులను కల్పిస్తూ వారిని వివిధ రంగాలలో నిర్వహించేటువంటి వివిధ పోటీ పరీక్షలలో, ప్రతిభ




పాటవ పోటీలలో అగ్రగామిగా నిలుపుతున్నామని చెప్పారు. తల్లిదండ్రులు కూడా ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకొని విజయం వైపు అడుగుల వేపించే బాధ్యత నిర్వర్తించి సమాజాభివృద్ధికి చేయూత నివ్వాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల సంబరం అంబరాన్నంటాయి. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా రంజాన్ వేడుకలు జరుపుకోవాలి

**ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

రంజాన్ పర్వదినాన్ని ముస్లిం ప్రజలు వైభవంగా జరుపుకోవాలని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం రాత్రి హుజురాబాద్ పట్టణంలోని సాయి రూప గార్డెన్ లో ఇఫ్తార్ విందు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ఉన్నంత కాలం ముస్లింలు నిష్టతో, నియమ, నిబంధనలతో భగవంతుడి సేవలో ఉంటారని, తమకు ఉన్నదానిలో బీదవారికి దానం చేస్తారని అన్నారు. ఈ సందర్భంగా ముస్లింలందరికి ఆయన ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డిఓ రమేష్ బాబు, తహశీల్దార్ కనకయ్య, మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య, ఎస్ఐ యూసుఫ్ అలీ, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు రంజిత్ రెడ్డి, శేఖర్, పలువురు ఉద్యోగులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



## హుజూరాబాద్ వార్త



# మల్కాపూర్ లో సీసీ రోడ్డు పనుల ప్రారంభం

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*



బోయినిపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం బిజెపి నాయకులు ప్రారంభించారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహాయంతో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధుల కింద రూ. 5 లక్షలు మంజూరు చేయగా సీసీ రోడ్డు పనులు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామానికి నిధులు కేటాయించడం పట్ల బిజెపి నాయకులు, గ్రామస్థులు కేంద్ర మంత్రికి, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*



జమ్మికుంట పట్టణంలోని శ్రీ సంతోషిమాత దేవాలయం మండపంలో శనివారం మండలంలోని వివిధ గ్రామాల నుండి విచ్చేసినటువంటి బ్రాహ్మణ పురోహితుల సమక్షంలో నూతన సంవత్సర పంచాంగం ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా విప్ర ఫౌండేషన్ చైర్మన్ వల్లూర్ పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు నేటి ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని, దీని వల్లనే ప్రపంచంలో సనాతన ధర్మం పట్ల మక్కువ పెరుగుతుందని, ఇదే సనాతన ధర్మ గొప్పతనం అని తెలిపారు. ఈ సందర్బంగా పంచాంగాన్ని అందించిన సిద్ధాంతి డాక్టర్ అవసరాల ప్రసాద్ శర్మ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలబాక ప్రసాద్ శర్మ, రేవూరి రామ్ రతన్, తెల్లావజ్జల ప్రదీప్ శర్మ, భైరవభట్ల నరేంద్ర శర్మ, దుర్గా శర్మ, కురవి మురళి శర్మ తదితరులు పాల్గొన్నారు.

# కుల, ఆదాయ పత్రాలకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు

*వీణవంక, ప్రభాత వార్త:*

రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పేరుతో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలను ఆర్థికంగా ఆదుకోవడానికి రాయితో రుణాలను మంజూరు కోసం ఏప్రిల్ 5 వరకు గడువు తేదీ ప్రకటించడంతో మండలంలోని 26 గ్రామాల పరిధి లోని ఆశావాహులు మీసేవ ద్వారా కుల,



ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తులు చేసుకోగా వేల సంఖ్యలో దరఖాస్తులు రాగా, గడువు తేదీ సమీపిస్తుండటంతో ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు దారులు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నమంటున్నారు. కాగా మండల తహశీల్దార్ గుర్రం శ్రీనివాస్, ఉప తహశీల్దార్ ఎండి. నిజాముద్దీన్ లు తమ సిబ్బందితో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయించి దరఖాస్తు దారులకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నామని శనివారం తెలిపారు.

# రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచింది

- పెద్దపల్లి ఎమ్మెల్యే

**చింతకుంట విజయరమణ రావు**

సుల్తానాబాద్ (ప్రభాతవార్త):



తెలంగాణలో రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి భారత దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఆదర్శంగా నిలిచిందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో శనివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన 130 వ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విజరమణారావు హాజరై మాట్లాడుతూ రుణమాఫీ వల్ల రైతులకు ఎంతో మేలు జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలాంటి కటింగులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి పారదర్శక పాలన అందించడం జరుగుతుందని అన్నారు. రుణమాఫీ చేయకుండా బి.ఆర్.ఎస్, బిజెపి పార్టీలు రైతుల పట్ల ముసలి కన్నీరు కారుస్తున్నాయని విమర్శించారు. సుల్తానాబాద్ మండలంలో పెద్ద ఎత్తున రుణమాఫీ జరిగిందన్నారు. ఎన్నికల ముందు తాము రూ.2 లక్షల వరకే రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అమలు చేసినట్లు స్పష్టం చేశారు. గతంలో బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో ధాన్యం కొనుగోళ్లలో పెద్ద ఎత్తున కటింగ్లు పెట్టి రైతులకు అన్యాయం చేశారని చెప్పారు. ధాన్యం కటింగులు లేకుండా కొనుగోలు జరిపి రాష్ట్రంలోనే పెద్దపల్లి నియోజకవర్గం ఆదర్శంగా నిలిచిందన్నారు. అలాగే, సన్న వడ్లకు రూ.5 వందల బోనస్ అందించి రైతులను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. మళ్లీ ఇదేవిధంగా బోనస్ అందిస్తామని చెప్పారు. సాగునీరు సరఫరాలో ఇబ్బందులు లేకుండా రైతులకు వెన్నంటి ఉన్నామన్నారు.తెల్ల రేషన్ కార్డులు కలిగి ఉన్న వారందరికీ రానున్న ఉగాది నుండి సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. సన్న బియ్యం అందించి కాంగ్రెస్ ప్రభుత్వం మరో చరిత్ర సృష్టించబోతుందని ఎమ్మెల్యే అన్నారు. రైతులు రోడ్లపైకి కేజీ వీల్స్ తీసుకొస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. సుల్తానాబాద్ సింగిల్ విండో 102 కోట్ల రూపాయల టర్నోవర్ కు చేరుకొని పారదర్శక పాలన అందిస్తోందని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, డిసిఓ శ్రీమాల, అసిస్టెంట్ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు, కోపరేటివ్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుక సతీష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, కేడీసీసీబీ బ్యాంకు మేనేజర్ శశిధర్ రావు, అధికారులు, సింగిల్ విండో డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్, సీఈవో బూర్గు సంతోష్, డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ లు, బిరుదు కృష్ణ, పన్నాల రాములు, శ్రీనివాసరావు, ఆనందరావు, దుగ్యాల సంతోష్ రావు, కందునూరి ముత్యాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## వేదవ్యాసాలో ముందస్తు ఉగాది సంబరాలు

కాల్వ శ్రీరాంపూర్ (ప్రభాతవార్త):



మండల కేంద్రంలో ఉన్న వేద వ్యాసా పాఠశాలలో శనివారం ముందస్తు ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు. పాత సంవత్సరానికి వీడ్కోలు చెప్పు కొత్త సంవత్సరంలోకడిగిడుతూ ఉగాది సంబరాలు నిర్వహిం చుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ జూపాక ఉ మామహేశ్వర్ మాట్లా డుతూ కొత్త ఆశలతో కొత్త ఆశయాలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు అనంతరం చిన్నారులకు ఉగాది పచ్చడి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గుర్రం దివాకర్, ప్రిన్సిపల్ కోట సదయ్య ,జూపాక దేవామని, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# సిఎం, డిప్యూటీ సిఎంలకు రామగుండం ఎమ్మెల్యే వినతి

గోదావరిఖని, (ప్రభాతవార్త):

హైదరాబాద్లో రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ శనివారం వినతి పత్రాన్ని సమర్పించారు. రామగుండంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, జనగామ శివాలయం అభివృద్ధికి రూ.6కోట్ల నిధులు కేటాయించాలని ఈ వినతి ద్వారా కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ప్రకటించిన విధంగా రామగుండం ప్రజల చిరకాల కోరిక పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, తద్వారా ఇక్కడ ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా జెన్ కో, ట్రాన్స్ కోలో పనిచేస్తున్న ఆర్టిజెన్లను గుర్తించాలని కోరారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజెన్లను రెగ్యులరైజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. గోదావరిఖని పట్టణ శివారు గోదావరి నది పక్కనే జనగామ గ్రామంలో ఉన్న శ్రీ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ఆరు కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా ప్రధానంగా సింగరేణి వ్యాప్తంగా 6 జిల్లాలలో పెండిరగ్‌లో ఉన్న డిపెండెంట్



మారుపేర్ల బాధితులకు సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. సింగరేణి వ్యాప్తంగా విజిలెన్స్ ఎంక్వయిరీ పేరుతో వీరు మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే వీరికి సంస్థలో అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

## 25 నిరుపేద ముస్లిం కుటుంబాలకు నిత్యవసర సరుకులు

గోదావరిఖని, (ప్రభాతవార్త):



రామగుండం కార్పోరేషన్ 30వ డివిజన్‌లోని 25 నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ సందర్భంగా ఆర్ఎఫ్‌సిఎల్ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు నెలకంటి రాము ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు, పండగ సామాగ్రిని శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 30వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పంజాల ఆంజనేయులు, నాయకులు బోడకుంట రజిత, బొంత వెంకటేష్, దాసరి దుర్గరాజ్ తదితరులున్నారు.

## హిందువులు తమ ఇండ్లపై కాషాయం జెండా ఎగరవేయాలి

**బిజెపి జిల్లా నాయకుడు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్**

సుల్తానాబాద్ (ప్రభాతవార్త):



హిందువులు తమ ఇండ్లపై కాషాయం జండా ఎగరవేయాలని బిజెపి జిల్లా నాయకుడు, సామాజిక కార్యకర్త ,కాంట్రాక్టర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. పట్టణంలోని శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయం వద్ద ఉగాది పండుగను పురస్కరించుకొని హిందువుల ఐక్యత చాటడం కోసం శ్రీరా ముడి ఆశీస్సులు ప్రతి ఒక్కరి ఇంటి లో ఉండాలనే ఉద్దేశం కొద్ది ప్రతి ఇంటిపై కాషాయం జండా ఎగరవేయాలని అన్నారుప్రతి ఇంటింటికి కాషాయం జెండాను ఉచితంగా అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మ రాజ్ కుమార్, కామనీ రాజేంద్రప్రసాద్, కందునూరి కుమార్, ఎనగందుల మల్లేశం, శెట్టి శ్రీనివాస్, రామిడి రవి, రాపోలు ధర్మేందర్, బ్రహ్మచారి, వైద్య లక్ష్మణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వెన్నంపల్లి లో పౌరహక్కుల దినోత్సవం

కాల్వ శ్రీరాంపూర్ (ప్రభాతవార్త):



మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్ఐ రాజేందర్ మాట్లాడుతూ వెనకటి నుండి వస్తున్న ఆచారం,రెండు గ్లాసుల సిద్ధాంతాన్ని ప్రజలు వీడనాడాలని, అంటరానీ తనం నిర్మూలనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞచేశారు. గ్రామంలో అందరూ కులమతాల కు అతీతంగా కలిసి ఉండాలని వారు కోరారు. గ్రామంలో ఒక్కరు ఎక్కువ,ఒకరు తక్కువ అనే పద్ధతిని ఎవరు కొనసాగించ వద్దని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో, వివిధ కులస్తులు పాల్గొన్నారు.

## కొనసాగిన న్యాయవాదుల రిలే నిరాహార దీక్ష

గోదావరిఖని, (ప్రభాతవార్త):



హైదరాబాద్‌లో న్యాయవాది ఇజ్రాయిల్‌ను హత్య చేయడాన్ని నిరసిస్తూ గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష శనివారం కొనసాగింది. దీక్షలో న్యాయవాదులు గొర్రె రమేష్, సిహెచ్.శైలజ, తిరుపతి రావు, ఎన్.కిషన్ రావు, ఎస్.మురళీ, దాట్ల కిరణ్, కుషాన, రజితతోపాటు పలువురు న్యాయవాదులు కూర్చున్నారు. న్యాయవాదిని హత్య చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని, న్యాయవాదుల రక్షణకు చట్టం తేవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దీక్ష శిబిరాన్ని హెచ్ఎంఎస్ సింగరేణి విభాగం అధ్యక్షులు జక్కుల నారాయణ సందర్శించి, మద్దతు తెలిపారు. ఆయన వెంట హెచ్ఎంఎస్ నాయకులు గోనే సంతోష్, నానగౌడ్ తదితరులున్నారు.

## బ్రాస్ బ్యాండ్ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

సుల్తానాబాద్ (ప్రభాతవార్త):

ఏప్రిల్ 8 న జరిగే జిల్లా బ్రాస్ బ్యాండ్ వర్కర్స్ యూనియన్ 2 వ మహా సభల పోస్టర్ను గ్రంథాలయం సంస్థ జిల్లా అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ చేతుల మీదుగా దాని వర్కర్స్ నాయకులు ఆవిష్కరించారు. మహాసభలను జయప్రదం చేయాలని ఉమ్మడి జిల్లా కార్యదర్శి సాహెబ్ హుస్సేన్, బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ పారుపల్లి గుణపతి , మండల బ్రాస్ బ్యాండ్ అధ్యక్షులు బూరుగు శ్రీకాంత్, కోశాధికారి గోపాల్,కార్యదర్శి అజ్జు జహంగీర్, జిల్లా ఉపాధ్యక్షులు లింగయ్య ,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి నియోజకవర్గం లోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు విశ్వ వాసు నామ సంవత్సరం సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు రైతులు పంటలు బాగా పండి ఆర్థికంగా ఎదగాలని కోరారు మనుషులందరూ ఎలాంటి కల్మషం లేకుండా మంచి మనసుతో కలవిడిగా ఉండి మంచి గుర్తింపును తెచ్చుకోవాలని సూచించారు మహిళలు అన్ని రంగాలలో రాణించి గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు నియోజకవర్గంలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న నేనున్నానని మర్చిపోవద్దని అన్నారు నేరుగా వచ్చి కలవచ్చుని తెలిపారు.

## శ్రీలక్ష్మి వెంకట నరసింహ స్వామి కళ్యాణానికి ఆహ్వానం

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని గుమ్లా పూర్ గ్రామంలోని శ్రీలక్ష్మి ౣ వెంకట నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవానికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యమును ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిపెరుమండ్ల గంగయ్య గౌడ్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ కోలాపూర్ శ్రీకాంత్ ఆలయ అర్చకులు కృష్ణమూర్తి దుంపల ఐలేందర్ మాజీ సర్పంచులు మునిగాలసుధీష్ణ సుధాకర్ గౌడ్, తోడేటి డేవిడ్ పెరుమల్ల పరుశరాములు తదితరులు పాల్గొన్నారు

## ముందస్తు ఉగాది వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ముందస్తుగా విశ్వావసు సంవత్సర ఉగాది వేడుకలను నిర్వహించారు ఉగాది పండుగ యొక్క విశిష్ఠత, ప్రాముఖ్యత లను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు కానిగంటి రాజమోళి మాట్లాడుతూ ఉగాది పండుగ తెలుగు ప్రజల ఆది పండుగ, తెలుగు నెలలో మొదటి రోజు చైత్రశుద్ధ పాడ్యమి రోజున నూతన సంవత్సరం ప్రారంభం కానుంది అని తెలిపారు, పండుగ నాటికిరైతుల ఇండ్లలో ధాన్యం నిల్వ ఉంటాయి. సంతోషంగా పండుగ జరుపుకుంటారు. ఈ రోజు ఉదయం పూట పెందలడనే నిద్ర లేచి ఇల్లు శుభ్రం చేసుకొని ముగ్గులు ,స్నానమాచరించి కొత్త బట్టలు ధరించి మామిడి తోరణం కట్టుతారు, ఉగాది పచ్చడి షడ్రుచులు ది తీసుకొని గుడి కి వెళ్లి పంచాంగ శ్రవణం వింటారు, ఈరోజు ఏదయినా మంచి కార్యక్రమం చేపట్టిన అది విఘ్నం కాకుండా విజయవంతం అవుతుందని నమ్ముతారు, విద్యార్థులు పండుగ రోజున నూతన సంకల్పం చేబూని మంచి విద్యార్థులు గా, ప్రముఖులు గా పేరు తెచ్చుకోవాలని కోరారు. తదనంతరం విద్యార్థులకు ఉగాది పచ్చడి పంచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హరిత, వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, ఉమాదేవి, అనిత, లక్ష్మి ౣ, కిషన్, సిబ్బంది విజయలక్ష్మి ౣ , విద్యార్థులు పాల్గొన్నారు

## మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరీ మహేష్

చొప్పదండి. ప్రభాతవార్త



,రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సన్నబియాన్ని పంపిణీ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడంతో వారిలో సంతోషం తాండవిస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు నేటి నుండి రాష్ట్ర ప్రభుత్వం సన్నబియాన్ని పంపిణీ చేసే సందర్భంగా ఆయన మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరుగ్యారంటీలను నెరవేర్చడంతో పాటు గ్యారంటీలలో లేని పథకాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు ఎన్నికల సమయంలో సన్నబియాన్ని పంపిణీ చేస్తామని చెప్పకుండానే దీనిని ప్రస్తుతం అమలు చేయడం వల్ల అందరూ మనసుల్లో ఆనందం నిండుకుంటుందని అన్నారు గతంలో పౌరసరఫరాల శాఖ నుండి నిరుపేదలకు ఇచ్చిన బియ్యము దొడ్డుగా ఉండడము పురుగులు ఉండడం తో ఆ బియ్యాన్ని నిరుపేదలు తినలేక ఇబ్బందులు పడ్డారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం అన్ని గురుకుల పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో అంగన్వాడి సెంటర్లలో అందజేస్తున్న సన్నబియ్యాన్ని ప్రజలకు అందివాలనే సంకల్పంతోనే సన్నబియాల్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు ఈ బియ్యంతీసుకున్న పేదలు ప్రతి ఒక్కరూ కడుపునిండా భోజనం చేస్తారని అన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు జవ్వాజి హరీష్

రామడుగు ప్రభాతవార్త,



బిజెపి నాయకులు మన దేశాన్ని ముక్కలు చేయాలని ఆలోచిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ అన్నారు ఈ మేరకుచొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ పరిరక్షణకై నిర్వహించే "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" యాత్ర మండల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల, అంబేద్కర్ పట్ల కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా సహా బిజెపి నాయకులు వ్యవహరిస్తున్న తీరుపై నిరసనగా కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రతీ గడపగడపకి ఈ విషయాన్ని తీసుకెళ్లి దేశాన్ని ముక్కలు చేయాలన్న ఆలోచన బిజెపి నాయకుల ఆలోచన విధానాన్ని, వారు దేశ భద్రతపై చేస్తున్న అంతర్గత దాడిని వివరించాలన్నారు. మండల కాంగ్రెస్ నేతలు,ప్రజాప్రతినిధులు ఇట్టి పాదయాత్రలో పాల్గొని రాబోవు రోజుల్లో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారుఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బీసీ సెల్అధ్యక్షుడు పులి ఆంజనేయులు జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి మాజీ సర్పంచ్ కోల రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మరవేణి తిరుపతి మాజీ ఏఎంసి చైర్మన్ ఎలుకపల్లి లచయ్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనుపురం పర్శంగౌడ్ శ్యామ్ సుందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు తోట రవి కర్ణ శీను లచ్చయ్య కనకయ్య కోరే గట్టయ్య స్వామి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొట్టే అశోకు ను ఫోన్ లో పరామర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్

చొప్పదండి ప్రభాకర్ ప్రభాతవార్త,

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చొప్పదండి పట్టణ ఒకటవ మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్ ను ఫోన్లో పరామర్శించారు ఈ మేరకు గత మూడు రోజుల కిందట కొట్టే అశోక్ తండ్రి కొట్టే మల్లయ్య పటేల్ మృతి చెందడంతో మంత్రి పరామర్శించారు ఫోన్లో కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ సంతాపం తెలిపి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు అధైర్య పడవద్దని కుటుంబ సభ్యులకు సూచించారు ఈ సందర్భంగా ఆయన సోదరుడుకొట్టే చందు అన్నయ్య కుమారులు కొట్టే విజయ్ కొట్టే వినయ్ లతో మాట్లాడారు.

# చొప్పదండి వార్త




## ప్రవస్తిని అభినందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ప్రభాతవార్త



మండల పరిధిలోని గుమ్లాపూర్గ్రామానికి చెందిన పెరుమండ్ల అరుణ పరశురాం దంపతుల కుమార్తె పెరుమాండ్ల ప్రవస్తి చొప్పదండి పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతిలో ప్రవేశం పొందడంతో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చిన్నారి విద్యార్థి ని ప్రత్యేకంగా అభినందించారు జీవితంలో విద్యారంగంలో రాణించి ఉన్నత శిఖరాలను ఎదగాలని సూచించారు అన్నారు చొప్పదండి పట్టణంలోని రత్నసాగర్ కోచింగ్ సెంటర్లో నవోదయ శిక్షణ తీసుకొని సీటు సాధించడం హర్షనీయమని అన్నారు రత్నసాగర్ కోచింగ్ సెంటర్ వ్యవస్థాపకులు డైరెక్టర్ భక్తుసాగర్ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన కోచింగ్ లో అందిస్తున్నందుకు అభినందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునగాల రాజేందర్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉగాది,రంజాన్,శ్రీరామ నవమి పండుగల నేపథ్యం లో పారిశుధ్యం పై శ్రద్ధ వహించాలి

### వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాలి

### ఎక్కడ సమస్య ఉన్నా వెంటనే అధికారులు స్పందించాలి

### జగిత్యాల మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ సమీక్ష



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** శ్రీరామనవమి, ఉగాది, రంజాన్ పండుగల నేపథ్యం లో పట్టణం లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి అన్నారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు. జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మున్సిపల్ కమిషనర్, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వేసవికాలం నేపథ్యంలో జగిత్యాల పట్టణం లో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు. వేసవిలో తాగునీటి సమస్య పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు గురించి ఆరా తీశారు. ఎక్కడెక్కడ సమస్య ఉంది వార్డు లో నీటి సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు అని ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో వార్డులలో పరిశీలన చేయటం ద్వారా సమస్యలు దృష్టికి వస్తాయని అన్నారు. డబల్ బెడ్ రూం ఇండ్ల లో నివసిస్తున్న ప్రజలకు వేసవి లో నీటి ఇబ్బంది రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, నాయకులు ఆడువాల లక్ష్మణ్, వొద్ది రామ్మోహన్ రావు, జుంభర్తీ రాజ్ కుమార్, టి పిఓ శ్రీనివాస్ , టిపిఎస్ ప్రవీణ్, పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో నేటి నుంచి 9 రోజుల పాటు శ్రీరామనవమి ఉత్సవాలు

**- 6న రాముని లగ్గం**
**- దీపాల కాంతుల్లో**
**వెలుగులీనుతున్న రాజన్న ఆలయం**

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో నేటి నుంచి శ్రీ రామ నవమి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. తొమ్మిది రోజుల పాటు జరిగే ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. మార్చి 30వ తేదీ నుంచి ప్రారంభమైన ఉత్సవాలు తొమ్మిది రోజుల పాటు ఏప్రిల్ 6వ తేదీ వరకు జరుగుతాయి. 6వ తేదీ ఆదివారం రాముల వారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిం చనున్నారు. కల్యాణాన్ని తిలకించేందుకు జోగి నులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు. ఆలయం గెస్ట్‌హౌస్ ముందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంటపంలో కల్యాణ తంతు జరుగు తుంది. ఉత్సవాలకు రాజన్న ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలం కరించారు. ఉత్సవాలు జరుగుతున్న 9 రోజుల పాటు



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహి స్తారు. ఉగాది రోజున ప్రారంభమయ్యే ఉత్సవాలు 6వ తేదీ కళ్యాణంతో ముగుస్తాయి.

---

# హిందూ ముస్లిం విద్యార్థులు.. భాయ్ భాయ్

**సాంస్కృతి సాంప్రదాయాలను**
**పెంపొందించేదుకే ముందస్తు వేడుకలు**
**వేములవాడ వాణి విద్యాలయం**
**కరస్పాండెంట్ బద్దం అనంతరెడ్డి**

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:

దేశంలోని హిందూ, ముస్లింల యొక్క పండుగల విశిష్టతలను విద్యార్థులకు తెలియజేసి ఒకరి మతాలను మరొకరు గౌరవించేలా పాఠశాలలో నిర్వహించే ముందస్తు రంజాన్, ఉగాది వేడుకలు ఎంతో దోహదపడతాయని వేములవాడ పట్టణంలోని వాణి విద్యాలయం కరస్పాండెంట్ బద్దం అనంతరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాల ఆవరణలో తెలుగుదనం ఉట్టిపడేలా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది వేడుకలను ముందస్తుగా అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా షడ్రుచుల సమ్మేళనంతో తయారు చేసిన ఉగాది పచ్చడిని విద్యార్థులకు పంచి పెట్టారు. అనంతరం ముస్లిం విద్యార్థులచే హిందూ ముస్లిం విద్యార్థుల మధ్య సోదర భావాన్ని పెంపొందించేలా రంజాన్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బత్తిని రాము పవిత్ర రంజాన్ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వంగా హిందూ



ముస్లింలు కలిసిమెలిసి ఉంటారని అన్నారు. అనంతరం విద్యార్థులు ఆలై బలై తీసుకొని పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బద్దం అనంతరెడ్డి, పిల్లి మహేష్, ప్రిన్సిపల్ బత్తిని రాము, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

---

# ఈద్గా మైదానాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

వేములవాడ, ప్రభాతవార్త.

ముస్లింల ప్రధాన పండుగ రంజాన్‌ను పురస్కరించుకొని జరుపుకునే రంజాన్ పండుగ నేపథ్యంలో వేములవాడ పట్టణంలోని ఈద్గా మైదానాన్ని శనివారం వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ కుమార్ పరిశీలించారు. ఈద్గా ఆవరణలో గల ఖబ్రస్తాన్‌లో మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులతో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ పనులను ఆయన పరిశీలించి, మైదానంలో, ఖబ్రస్తాన్‌లో చేపడు తున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించారు. రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు ఈద్గా మైదానంకు వచ్చే ముస్లింలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ పరంగా అన్ని ఏర్పాట్లను ఘనంగా చేస్తున్నామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్



సిబ్బంది తదితరులున్నారు.

---

## ఉగాది పురస్కారం అందుకున్న చిరంజీవి, పూర్ణిమ

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలోని ఓ ప్రైవేట్ పాఠశాలకు చెందిన కరస్పాండెంట్ చిరంజీవి, పూర్ణిమ చిరంజీవిలు ఉగాది పురస్కారం అందు కున్నారు. విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తున్నందుకు గాను వారి సేవలకు ఈ అవార్డును అందజేశారు. ఈ మేరకు శనివారం కరీంనగర్ కళాభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమం సందర్భంగా ఈ అవార్డును అందుకున్నారు. ఉగాది పురస్కారం అందుకున్న కరస్పాండెంట్ చిరంజీవి, పూర్ణిమ చిరంజీవిలకు పలువురు అభినందనలు తెలిపారు.

## వెంకట్రావుపల్లిలో సివిల్ రైట్స్ డే

కొనరావుపేట, ప్రభాతవార్త:

కొనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో శనివారం సివిల్ రైట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామాల్లో దళితుల పట్ల వివక్షత ప్రదర్శించరాదని, ఎవరైనా వివక్షత ప్రదర్శిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజశేఖర్‌తోపాటు అధికారులు, గ్రామస్తులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తు ఉగాది వేడుకలు

చందుర్తి,మార్చి 29: ప్రభాతవార్త:



చందుర్తి మండలం సనుగుల, నర్సింగాపూర్ గ్రామల్లోనిమండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తెలుగు సంవత్సరం (ఉగాది) పండగ ముందస్తు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉగాది పండుగ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు జలంధర్ రెడ్డి మాట్లాడుతూ వేసవిలో రసాయనలతో తయారైన శీతల పానీయాలకు బదులు సహజ సిద్ధమైన పండ్ల రసాలు కొబ్బరి నీళ్లు తాగాలని పేర్కొన్నారు, అలాగే సనుగుల ప్రధానోపాధ్యాయులు ముఖేష్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను నిర్వహించి విద్యార్థులకు పచ్చడి పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, న్యాతరి నాగమణి,యాస నవ్య, ఎగోళం మాధవి, సంపతి రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.




## వార్త కథనానికి స్పందన

కొనరావుపేట, ప్రభాతవార్త.


ఆపదలో కూడా అందని వైద్యం
- వైద్యుల నిర్లక్ష్య వైఖరిపై మండిపడుతున్న ప్రజలు
కొనరావుపేట, ప్రభాతవార్త.

ఈ నెల 29న శనివారం వార్త జాతీయ దినపత్రికలో 'ఆపదలో కూడా అందని వైద్యం' అనే శీర్షికన ప్రచురించబడిన కథనానికి స్పందన లభించింది. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపదలో కూడా వైద్యం అందడం లేదని, రాత్రి సమయంలో వరి పొలంకు నీరు పెట్టడానికి వెళ్లిన రైతు పని గంగారాంకు తేలు కుట్టడంతో అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే నైట్ డ్యూటీ స్టాఫ్ స్పందించకుండా, డోర్ తీయకపోవడంతో రైతును జిల్లా ఆసుపత్రికి తరలించారు. దీనిపై వార్తలో కథనం ప్రచురించగా, కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ రజిత తేలు కుట్టిన బాధితుడు గంగారంను శనివారం వారి ఇంటి వద్ద పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, ఆసుపత్రికి వచ్చిన వారి సంబంధించిన పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయాలని, అమర్యాదగా ప్రవర్తించకూడదని సూచించారు. పిహెచ్‌సి రికార్డులను పరిశీలించి, స్టాఫ్ నర్సు పోస్టుల ఖాళీల గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. జిల్లా వైద్యాధికారి వెంట డాక్టర్లు వేణు మాధవ్, సురేష్, సిహెచ్‌ఓలు కృష్ణ మూర్తి, బాల చంద్రం తదితరులున్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చందుర్తి,మార్చి 29 ప్రభాత వార్త:



తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు, మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో టీడీపీ సీనియర్ నాయకులు నెంబర్ వెంకటి ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 42 సంవత్సరాలు పూర్తిచేసుకుని 43వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా బస్టాండ్ లో టిడిపి గద్దె వద్ద జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో హన్మాండ్లు, ముత్తయ్య, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోనరావుపేటలో ఇఫ్తార్ విందు

కోనరావుపేట, ప్రభాతవార్త:



కోనారావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా ఇస్తారు విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, ఎస్సై ప్రశాంత్ రెడ్డి, తాసిల్దార్ రవి, ఎంపీడీవో శంకర్ రెడ్డి, ఆర్ఐ రాజశేఖర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, మార్కెట్ డైరెక్టర్లు అజీమ్ పాషా, మాంధాల లింబయ్య, వెంకన్న, జిల్లా నాయకులు చేపూరి గంగాధర్, చందనగిరి గోపాల్, నందు గౌడ్, మండల యూత్ అధ్యక్షులు ప్రభాకర్, పౌలు లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ లోముందస్తు ఉగాది వేడుకలు

## పాల్గొన్న తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్( ఎస్ ఎస్ ఎస్ ఎమ్)పాఠశాలలో శనివారం ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలో తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో ఉగాది పండుగ విశిష్టతను తెలుపుతూ




ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉపాధ్యాయులు ఉగాది పచ్చడి తయారు చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ




కౌన్సిలర్ కృష్ణ హరి, ప్రిన్సిపల్ అనగల్ల రాజేందర్, డాక్టర్ సురేందర్ రెడ్డి, టీ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ సందీప్ రావు, రవి కుమార్, శ్రీనివాస్ చారి, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు, టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో శారీరక మానసిక వికలాంగుల విద్యార్థుల అవగాహన

బీర్పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రోజు పి.ఎం. శ్రీ పథకం కార్యక్రమంలో భాగంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం నిర్వహించడం జరిగిందనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపక సుదర్శన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శారీరకంగా, మానసికంగా వికలాంగులైన విద్యార్థులకు , ఆటలతో పాటలతో, జై ఫుల్ గా నిర్వహించడం జరిగిందనీ అనంతరం విద్యార్థులందరికీ బహుమతులు మరియు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగిందనీ తెలిపారు. అనంతరం కార్యక్రమన్ని ఉద్దేశించి గౌరవనీయులు మండల విద్యాధికారి ఎస్ నాగభూషణం, మరియు ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లి దండ్రులకు విద్యార్థుల భవిష్యత్తు మరియు విద్య ప్రాముఖ్యత గురించి ప్రభుత్వ పాఠశాలలో వసతుల సౌకర్యం మరియు విద్యార్థులు ఆరోగ్యం గూర్చి అవగాహన చేశారు. కార్యక్రమంలో భాగంగా తుంగూరు ఐ ఈ ఆర్ పి భవిత సెంటర్ శైలజ మేడం కు ఘనంగా సన్మానం చేయడం జరిగిందనీ,అనంతరం విద్యార్థులందరికీ స్వీట్స్ మరియుమరియు తల్లిదండ్రులకు చక్కని రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రధాన ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్ర




మంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత, ఐ ఈ ఆర్ పి తుంగూరు భవిత సెంటర్ శైలజ , మరియు ఉపాధ్యాయ బృందం ఎం రమాదేవి ,బి. నాగరాణి, బి .లలిత, మోనిక మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల భూమేశ్వర్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



పెగడపల్లి మండలంలోని వెంగళాయిపేట గ్రామంలోఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నికలో శని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల భూమేశ్వర్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు పోరాడి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తీసుకురావాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న సంక్షేమ చట్టంలో నిబంధనలు ఆయా రాష్ట్రాలకు అనుకూలంగా మార్పులు చేసుకునే నిబంధనలు ఉన్నవి. దేశవ్యాప్తంగా ఒకే పద్ధతిలో ఉండాలని సభ్యులు నమోదు, సభ్యులకు గుర్తింపు కార్డులు, సభ్యత రెన్యూవల్స్, ప్రమాద, నష్టపరిహారంతోపాటు, 60 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ వలస కార్మికులు ఎక్కడైనా వర్తించే విధంగా గుర్తింపు కార్డులు ఉండాలని సంక్షేమ బోర్డులను రద్దు చేసే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి. శనిగారపు ప్రవీణ్, మండల కన్వీనర్ రాచర్ల సురేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు. ఆత్మకూరి రాజేశం. నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడు సుంకే ప్రకాష్. ప్రధాన కార్యదర్శి తోట గంగయ్య (గంగాధర్ ), ఉపాధ్యక్షులుగా రాచర్ల రాజయ్య, శ్రీరాం నర్సయ్య, కోశాధికారి తోట జనార్ధన్, సంయుక్త కార్యదర్శిలుగా బొల్లం రవి, పాదం రాజు, కార్యవర్గ సభ్యులుగా. శ్రీరాం పోచద్యావుల లచ్చయ్య బాలే చంద్రయ్య బోనగిరి లక్ష్మణ్ గాజుల రాయనర్సయ్య. పెంచాల సత్తన్న సుంకే లక్ష్మీ మ్రరాజం. అల్లకట్ల లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎలిగేడు పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన ఫ్లయింగ్ స్కాడ్

ప్రభాతవార్త ఎలిగేడు:

ఎలిగేడు జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షా కేంద్రాన్ని శనివారం ఫ్లయింగ్ స్కాడు సుల్తానాబాద్ ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య సందర్శించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు విద్యార్థుల హాజరు శాతాన్ని పరీక్షా కేంద్రంలో కల్పించిన సౌకర్యాలను చీఫ్ సూపర్డెంట్ రమేష్ ను అడిగి తెలుసుకున్నారు

## దూళికట్టలో పౌరహక్కుల దినోత్సవం

ప్రభాతవార్త ఎలిగేడు:

గ్రామాల్లో కుల మతాలక తీతంగా కలిసిమెలిసి ఉండి అభివృద్ధి చేసుకోవాలని ఎలిగేడు తహసిల్దార్ బషీరుద్దీన్ అన్నారు శనివారం ఎలిగేడు మండలంలోని ధూళికట్ట గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో ఎస్సీ కులస్తులపై కుల వివక్ష రెండు గ్లాసుల పద్ధతి అవలంబిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు ఎవరైనా కుల వివక్ష అంటరానితనం చూపిస్తే చట్టం ప్రకారం కఠిన చర్యలు ఉంటాయన్నారు ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కల్పించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ జయలక్షి మ్మ పంచాయతీ కార్యదర్శి పున్నమయ్య సిఆర్పి లక్షీ మ్రనారాయణ లతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు

## జిఎం కార్యాలయంలో ముందస్తుగా ఉగాది వేడుకలు

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త:



శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో ముందస్తుగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై ఉగాది పచ్చడి, బక్షాలను అందచేసి ఉద్యోగులందరికి శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. శ్రేడుచుల సంఘమమైన తెలుగు వారి మొదటి పండుగ, ఈ శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు సదా సంతోషాన్ని, అభివృద్ధిని ప్రసాదించాలని, ఈ సంవత్సరంలో ఆర్జీ2 ఏరియా ఇప్పటివరకు 98 శాతంతో ఉత్పత్తి సాధించిందని, రాబోయే రోజుల్లో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, ప్రాజెక్టు అధికారి వకీల్ పల్లి గని ఏ.నెహ్రూ, ఎస్ఓటు జిఎం ఎం.రాముడు, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, ఐఇడి డిజిఎం మురళీకృష్ణ, పర్సనల్ డిజిఎం, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయి, ఫైనాన్స్ డిజిఎం వెంకట రామచంద్ర, బేస్ వర్క్ షాప్ ఇన్చార్జ్ విజయ్ కుమార్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, పర్చేజ్ అధికారి పండరీనాథ్, సివిల్ ఇఇ వినయ్ సాగర్, నాయకులు అన్నారావ్ తదితరులున్నారు.




## ఉగాదికి ముస్తాబవుతున్న హనుమాన్ ఆలయం

రామగిరి ప్రభాతవార్త:



ఉగాది పర్వదినం పురస్కరించుకొని రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయం రంగులతో ముస్తాబవుతుంది. తాజా మాజీ సర్పంచ్ కొండవేణ ఓదెలు యాదవ్ ఆధ్వర్యంలో గ్రామంలోని కొంతమంది దాతలు పూదరి సత్యనారాయణ గౌడ్, వేగోళపు శ్రీనివాస్, చిట్టెంపల్లి అనిల్, మాడిశెట్టి శివ జ్యోతి,పోలు బానయ్య, పోలు కనకయ్య,గద్దల శంకర్ లు కలిసి ఆలయానికి రంగులు తదితర పనుల కోసం ఆర్థిక సహాయం అందజేశారు. ఉగాది పండగ నేపథ్యంలో హనుమాన్ దేవాలయంలో హనుమాన్ దీక్షపరులు,భక్తులు, మహిళలు, ప్రజలు పాల్గొని ప్రత్యేక పూజలు అనంతరం ఉగాది పండుగ జరుపుకుంటారు.

## బీర్పూర్ మండలంలోని పాఠశాలల్లో ముందస్తు ఉగాది ఉత్సవాలు

బీర్పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు ఉగాది పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని తాళ్ల ధర్మారం , బీర్పూర్ గ్రామలలో ఉగాది ఉత్సవాలలో భాగంగా ప్రధానోపాధ్యాయురాలు రజిత, కె సిరి చందన, విద్యార్థులకు తెలుగు సంవత్సరాది ఉగాది ప్రాముఖ్యతను ఉగాది పండుగ విశిష్టతను షడ్రుచులను పులుపు చేదు తీపి వగరు కలగలిపిన జీవిత విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఉగాది పచ్చడి తయారు చేసే విధానం చూపించి ఉగాది పచ్చడి విశిష్టతను షడ్రుచుల కలయిక లో జీవితంలో కష్టం సుఖం అన్ని ఒకేలాగా భావించాలని తెలుగు వారందరికీ ఉగాది కొత్త సంవత్సరమని, పండుగ ప్రాముఖ్యతను తెలియజేయడానికి విద్యార్థులకు పాఠశాలలో ఉగాది ఉత్సవం నిర్వహించడం జరిగిందని అంతేకాకుండా సృష్టి కూడా ప్రారంభమైంది ఉగాది నుండే అని అంతేకాకుండా ఈరోజు నుండి నూతన పంచాంగ శ్రవణం పటణం చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ పండుగను ఆనందోత్సహాలతో జరుపుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఉగాది పండుగ ఉత్సవాలలో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల రుచుల ఆహార పదార్థాలను ఉగాది పచ్చడిలో భాగంగా అందజేయడంతో పాటు విద్యార్థుల ఆనందం కోసం మిఠాయితో చేసిన కేక్ కటింగ్ చేపించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పద్మ అంజలి శివాంజలి, బీర్పూర్ పాఠశాల లో ఉపాధ్యాయురాలు టీ. సాహితీ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మెడికల్ కార్డుల దరఖాస్తుకు గడువు పెంపు

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి సంస్థలో వివిధ కారణాలతో ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులు వైద్య సేవలు పొందేందుకు ఏర్పాటు చేసిన కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ స్కీం (సిపిఆర్ఎంఎస్) సభ్యత్వం కొరకు దరఖాస్తు అందజేయడానికి ఏప్రిల్ 15 వరకు గడువు పొడగించినట్లు ఆర్జీ 1 పర్సనల్ విభాగాధిపతి డి.కిరణ్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. దీని కోసం సంబంధిత గని లేక విభాగంలో సంప్రదించి దరఖాస్తు అందజేయాలని కోరారు. ఈ స్కీం క్రింద సభ్యత్వం కొరకు 60వేల రూపాయలు చెల్లించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# మంత్రి పదవి లక్ష్మణ్ కుమార్‌కు కేటాయించాలి

## ఎమ్మార్పీఎస్

ధర్మారం ప్రభాతవార్త :

రాష్ట్ర శాసనసభలోఎస్సీ వర్గీకరణ అమలు చేసిన సందర్భంగా శనివారం రోజున ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ధర్మపురి క్యాంప్ కార్యాలయంలో మండలంలోని మల్లాపూర్ గ్రామ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు మెట్పల్లి నరేష్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ దశాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీలో విధేయుడుగా పని చేస్తు కష్ట కాలంలో పార్టీని భుజస్కంధాలపై ఎత్తుకున్న మాదిగ వర్గానికి చెందిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దీకొండ రమేష్,ప్రధాన కార్యదర్శి నేరెళ్ల మధు, గౌరవ అధ్యక్షులు కుమ్మరి మల్లేశం,



గంగాధర హన్మయ్య, ముఖ్య సలహాదారు న్యాతరి రవీందర్, ఆసంపెల్లి నాంపెల్లి, బొంకూరి అశోక్, ఇరువురాల కనకయ్య పాల్గొన్నారు.

# మారేడుపల్లిలో పౌర హక్కుల దినోత్సవం

ఎండపల్లి ప్రభాతవార్త:



మండలంలోని మారేడుపల్లి గ్రామంలో రెవెన్యూ పరిశీలకులు అన్వేష్ , పంచాయతీ కార్యదర్శి హఫీజ్ ల ఆధ్వర్యంలో శనివారం రోజున పౌర హక్కుల దినోత్సవం జరిగింది ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ భారతదేశం విభిన్న జాతుల మతాల సంస్కృతుల నిలయ మని..దేశంలో ఉన్న ప్రతి పౌరునికి స్వేచ్ఛాయుత వాతావరణంలో బ్రతకడానికి సర్వ, పౌర హక్కులు ఉంటాయని ,హక్కులకు భంగం కలిగినప్పుడు పౌరులకు రాజ్యాంగం ద్వారా రక్షణ ఉంటుందని అలాగే.పిల్లలకు ,మహిళలకు ,వృద్ధులకు, దివ్యాంగులకు రాజ్యాంగం ప్రత్యేక హక్కులను కల్పించిందని ఎవరైనా.వారిపై వివక్ష చూపితే చట్టరీత్య చర్యలు ఉంటాయని, తెలిపారు పౌరులు హక్కులతో పాటు విధుల పట్ల కూడా అవగాహన కలిగి ఉన్నట్లయితే పౌర సమాజం ప్రగతి పథంలో నడుస్తుందని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ అధికారి మనోజ్ ,ఏ.ఎస్.ఐ మునీర్, ఎస్సీ సంక్షేమ వసతి గృహం సంక్షేమ అధికారి అఫ్జల్, మాజీ సర్పంచ్ గంధం లక్ష్మీ ్మ నారాయణ, ఏ ఎం. ఎన్.ఏం సరిత , ఆశ వర్కర్ హరిత, సి.ఏ లక్షి ్మ,వి.ఓ.ఏ రజిత, కారోబర్ గర్వందుల లక్ష్మీ ్మ నారాయణ,గ్రామస్తులు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పవర్ లిఫ్టింగ్ విభాగంలో రాణించడం అభినందనీయం

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి ప్రభాతవార్త:



పవర్ లిఫ్టింగ్ విభాగంలో రానిస్తూ ,అంతర్జాతీయ స్థాయి పోటీలో పాల్గొనే అవకాశం లభించడం అభినందనీయమని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి పూజిత అనే విద్యార్థిని పవర్ లిఫ్టింగ్ 76 కిలోల విభాగంలో అంతర్జాతీయ స్థాయి పోటీలో పాల్గొనేందుకు ఎంపికవడంతో శనివారం లక్ష్మణ్ కుమార్ ఆమెను సన్మానించారు. అలాగే పట్టుదలతో సాధన చేస్తూ మరింత ముందుకు వెళ్లాలని ప్రోత్సహిస్తూ, ప్రభుత్వపరంగా తమ వంతు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

# దివ్యాంగ పిల్లలకు ఉపకరణాలు అందించిన ఎంఈఓ



ధర్మారం ప్రభాతవార్త:

ధర్మారం మండల విద్యా వనరుల కేంద్రంలో అలీంకో, సమగ్ర శిక్ష వారి సహకారంతో మండలంలోని వివిధ రకాల వైకల్యం కలిగిన దివ్యాంగ పిల్లలకు మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ చేతుల మీదుగా ఉపకరణములు పంపిణీ చేయడం జరిగింది. ఇందులోఎర్ర కృష్ణజ్ఞ నాయికంపల్లి హియరింగ్ ఎయిడ్, పిట్టల కీర్తన పెర్కపల్లి, మైనేని స్వాతి నాయకంపల్లి క్యాలిపర్స్, మార్క రక్షి త రామయ్య పల్లి బ్రెయిలీ

# పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

గొల్లపల్లి ప్రభాతవార్త :



రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో రాంరెడ్డి అన్నారు. గొల్లపల్లి మండలంలోని అగ్గిమలలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కుల, మత ,వర్గ విభేదాలు లేకుండా గ్రామ ప్రజలందరూ కలిసి మెలిసి ఉంటూ అంటరానితనాన్ని రూపుమాపాలని సూచించారు హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గ్రామ యువ నాయకులు కొక్కు అంజి మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ గణేష్, ఆర్ఐ అనూష, పంచాయతీ కార్యదర్శి, మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, గ్రామస్తులు సట్ట ఎల్లయ్య, కొత్త నారాయణ, రాచర్ల శ్రీను, అంకుస్, సునీల్, గంగయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

# బాస్కెట్ బాల్ క్రీడలకు ఎంపిక

వెల్గటూర్, ప్రభాతవార్త, మార్చి 29:



ఉత్తరప్రదేశ్ లక్నో లో ఏప్రిల్ 7 నుండి 11వరకు జరిగే జాతీయ స్థాయి పోలీస్ క్రీడలకు బచ్చల రాజేష్ ఎంపిక అయ్యారు. వెల్గటూర్ మండలం జగదేవ్ పేట గ్రామ నివాసి బచ్చల రాజేష్ ఉద్యోగ రీత్యా కానిస్టేబుల్ గా హైదరాబాద్ లో పోలీస్ ప్రధాన విభాగంలో విధులు నిర్వర్తి స్తున్నారు. రాజేష్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సీనియర్ బాస్కెట్ బాల్ క్రీడా కారుడిగా రానిస్తూ, స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సాధించాడు. నాటి నుండి పలు పోలీస్ బాస్కెట్ బాల్ క్రీడల్లో జాతీయ స్థాయిలో వరుసగా రెండు సార్లు అవకాశం పొందారు. ఈ ఎంపిక పట్ల జిల్లా పోలీస్ అధికారులు, గ్రామ ప్రజలు, వివిధ ప్రజ సంఘాల నాయకులు, గ్రామ యువత హర్షము వ్యక్తం చేశారు.

# ధర్మపురి వార్త

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గొల్లపల్లి ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ శ్రేణులు గొల్లపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.గొల్లపల్లి మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ జెండా గద్దె వద్ద టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఓరుగంటి భార్గవ్ రామ్ ఆధ్వర్యంలో 43 వసంతాలు వర్క్ చేసుకున్న సందర్భంగా ఆవిష్కరణలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భార్గవ్ మాట్లాడుతూ మండలాలను ఏర్పరిచి ప్రజలను రాజకీయ చైతన్య వంతులను చేసి బిసి లు రాజకీయంగా ఎదగడానికి అవకాశం ఇచ్చిన పార్టీ టీడీపీ అని కొనియాడారు. ఎన్టీఆర్ సారథ్యంలో 1982లో ఆవిర్భవించి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో అధికారంలో లేనప్పుడు ప్రజల సమస్యలపై వారి పక్షాన నిలబడటం లోను పార్టీ ఎప్పుడు ముందుంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఓరగంటి భార్గవరాం రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు, కందుకూరు తిరుపతి ,సాన స్వామి, ముదామ్ లక్ష్మీ ్మరాజ్యం ,కొప్పుల స్వామి సాంబారీ సంతోష్, గర్వందుల రవి గౌడ్ సందడిని చిన్న రాజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యవర్గం ఎన్నిక

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని వెంగలా యిపేట గ్రామ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యవర్గాన్ని శనివారం ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఇరువురాల భూమేశ్వర్ సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సుంకే ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా తోట గంగయ్య, ఉపాధ్యక్షులుగా రాచర్ల రాజయ్య, శ్రీరామ్ నర్సయ్య, కోశాధికారిగా తోట జనార్ధన్, సంయుక్త కార్యదర్శులుగా బొల్లం రవి, పాదం రాజు, కార్యవర్గ సభ్యులుగా శ్రీరామ్ పోచయ్య, దావుల లచ్చయ్య, బాల చంద్రయ్య, భువనగిరి లక్ష్మణ్, గాజుల రాయ నరసయ్య, పెంచాల సత్తన్న, సుంకే లక్ష్మీ ్మరాజం, అలకట్ల లచ్చయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## నరసింహుని పేటలో పౌర హక్కుల దినోత్సవం

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని నరసింహుని పేట గ్రామంలో శనివారం అధికారులు పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి మహేందర్ మాట్లాడుతూ బాల్యవివాహాలతో కలిగే అనర్థాలపై, అంటరానితనం నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జమున, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు, దళిత సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సకాలంలో పరిష్కరించాలి

**-రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**-సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సమీక్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సకాలంలో పరిష్కరించాలని, అందించిన ఫిర్యాదులకు వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి సంబంధిత నేరస్తులను అరెస్టు చేయాల్సి ఉంటుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ, డిసిపి, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, కే.లక్ష్మీ నారాయణ, కుత్రం నీలాదేవి, రేణిగుంట్ల ప్రవీణ్, జిల్లా శంకర్‌లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు. పెద్దపల్లి జిల్లాకు వచ్చిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులను అదనపు కలెక్టర్ సాదరంగా స్వాగతించారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను, విద్య, వైద్యం సంక్షేమ రంగంలో ఎస్సీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను అదనపు కలెక్టర్ వివరించారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, జిల్లాలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో పెండిరగ్ ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కోర్టులలో పెండిరగ్ ఉన్న కేసులు శిక్ష వచ్చేలా సాక్ష్యాలను ప్రవేశ పెట్టాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీస్ కేసులకు సంబంధించి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు కొరకు తహసిల్దార్ ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద ఎస్సీ ఎస్టీలకు 100 పని దినాలు కల్పించాలని, వేసవి దృష్ట్యా పని ప్రదేశాలలో చల్లని త్రాగునీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ శాఖలలో ఎస్సీ ఎస్టీ అధికారులకు రోస్టర్ పాయింట్ ప్రకారం పదోన్నతులు సజావుగా పారదర్శకంగా వచ్చేలా వ్యవహరించాలని కోరారు. ఎస్సీలు హత్యకు గురి కాబడితే చట్టం ప్రకారం వారి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, పెన్షన్, భూమి మంజూరు చేయాలని అన్నారు. గత 5సంవత్సరాలుగా ఎస్సీ హత్య కేసుల్లో అందించిన పరిహార వివరాలు అందించాలని, నెల రోజుల వ్యవధిలో పెండిరగ్ పరిహారం, ఉద్యోగం పెన్షన్ మంజూరు చేయాలని అన్నారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ,సభ్యులను జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, పెద్దపల్లి, గోదావరిఖని ఎసిపిలు, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆగదు

**-పార్లమెంట్ ఆమోదించడం తథ్యం**

**- దేశం కోసం కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు వెనుకాడబోము**

**- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్**

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



భారత రాజ్యాంగానికి భవిష్యత్‌లో ఆర్ఎస్ఎస్ భావజాలంతోనే ముప్పు పొంచి ఉందంటూ మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. మజ్లిస్ పార్టీయే అసలైన దేశద్రోహ పార్టీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం జాతీయవాద భావజాలంతో పనిచేస్తోందన్నారు. వక్ఫ్ బోర్డు బిల్లు పై దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తోందన్నారు. ఒవైసీసహా కుహానా లౌకిక వాదులు ఎంత అడ్డుకున్నా పార్లమెంట్ లో అతి త్వరలోనే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఆమోదం పొందుతుందని స్పష్టం చేశారు. దేశం ప్రజల కోసం మోదీ ప్రభుత్వం మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు వెనుకాడబోదని ఉద్ఘాటించారు. శనివారం కరీంనగర్ జిల్లా కోర్టు కాంప్లెక్స్ లోని న్యాయవాదుల డిజిటల్ లైబ్రరీ కోసం బండి సంజయ్ రూ.15 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులంతా బండి సంజయ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజ్ కుమార్, కార్యదర్శి బేతి మహేందర్, బాస సత్యనారాయణ, కోమాల ఆంజనేయులు తదితరులు హాజరై ప్రసంగించారు.



బండి సంజయ్ మాట్లాడుతూ న్యాయవాదుల కాన్ఫరెన్స్ కోసం సీఎస్సార్ ఫండ్స్ నుండి మరో రూ.50 లక్షల సాయం చేసేందుకు నావంతు క్రుషి చేస్తానన్నారు.ఈ దేశ ప్రజల ఆస్తిపాస్తులు కాపాడాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై అందరి అభిప్రాయాలు తీసుకున్నాం, దేశమంతా తిరిగి అభిప్రాయాలను సేకరించామని చెప్పారు. అతి త్వరలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందడం తథ్యమన్నారు.మతం కోణంలో ఆలోచించి దీనిని అడ్డుకోవడం సరికాదన్నారు. అలాంటి వారిపై ప్రజలు తిరగబడే ప్రమాదం ఉందన్నారు.దేశ శ్రేయస్సు కోసం మోదీ ప్రభుత్వం మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు.

# మళ్ళీ తెరపైకి భూ మాఫియా100 సర్వే నంబర్ లో పట్టదారులేవరు..?

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కబ్జా...కబ్జా...ఖాళీ స్థలం కనిపిస్తే చాలు..పాగా వెయ్యాలి..ఛాన్స్ దొరికితే సేటిల్మెంట్ చేసుకొని అందినకాడికి దండుకొని పక్కకి జరగాలి. లేకపోతే మోఖపై వివాదం సృష్టించాలి..చట్టం వారికి చుట్టం అయిందా..గత కొంతకాలంగా భూ మాఫియా స్తబ్దత కొనసాగింది..చట్ట వ్యతిరేక పనులు చేసిందుకు వెనుకడిన మాఫియా ఇప్పుడెందుకు రెచ్చిపోతుంది...వారి వెనుక ఉన్నది ఎవరు..పాత్ర దారులు ఎవరు...సూత్రధారులు ఎవరు...మళ్ళీ కరీంనగర్ జిల్లాలో భూ మాఫియా కోరలు చాపుతోంది.. అసలేం జరిగింది...? కరీంనగర్ పట్టణంలోని వ్యవసాయేతర భూమి 100 సర్వే నంబర్ లో భూ వివాదం గత కొన్నేళ్లుగా కొనసాగుతుంది..అయితే అందులో 1993 నుంచి మొఖపై ఉన్న వారిని కభళించే హస్తం ఎవరిది అనే చర్చ కొనసాగుతోంది...అప్పటి నుంచి మోఖపై ఉన్నవారిని తొలగించి కబ్జా చేసేందుకు కుట్ర జరుగుతోందనీ అసలు భూమి కొన్న వారి వాదన అయితే..అమ్ముకున్నప్పటికి అసలు పట్టదారులం మేము అని పాత పహణిలో మా పేరు ఉంది అనే వాదన మరో వైపు..అందుకు భూ మాఫియా మొదట గత కొన్నేళ్ల క్రితం మొఖపైకి వెళ్లి గోడను కూల్చేశారు..అప్పుడు వారిపై కేసులు కూడా నమోదు అయ్యాయి..అనంతరం మళ్ళీ 1993 లో 20 గుంటలు భూమి కొన్న వారు కోర్టు ద్వారా మొఖను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం..కొన్నేళ్లుగా ఉన్నా ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు పోలీస్ ఉన్నతాధికారి ఒక కమిటీ వేసి నివేదిక ఆధారంగా 1993 భూమి కొనుగోలు చేసిన వారిదే అని నిజానిజాలు నిగ్గు తెలుస్తారు...అంతేకాకుండా కబ్జా చెయ్యాలని చూసేవారికి సైతం ఆయన హుకుం జరిచేస్తారు...మళ్ళీ ఏమైందో ఏమో కానీ శనివారం ఉదయం మోఖపై కూల్చివేతలు మొదలయ్యాయి...అయితే చట్టం ఇలా రహస్యంగా కూల్చడానికి అనుమతులు ఇవ్వదు..మరి ఇంత బహిరంగ కూల్చివేతలు చేస్తున్న వారి వెనుక ఉన్న అండ,అధికారం ఎవరిది అనే ప్రశ్న అక్కడ ఉన్నా కాలని వాసుల్లో మళ్ళీ మొదలైంది... తహశీల్దార్ నివేదికలో ఏముంది...? గతంలో కరీంనగర్ అర్బన్ తహశీల్దార్ ఈ విషయంపై పూర్తి విచారణ జరిపి కోర్టుకు,అధికారులకు కూడా నివేదిక అందజేసినట్లు సమాచారం..మరి ఆ నివేదికలో కూడా 1993 కొన్నవారిదే ఆ ల్యాండ్ అని ధృవీకరించినట్లు తెలుస్తోంది...కానీ ఆ రిపోర్టులో రెవెన్యూ రికార్డులు పక్కగా నమోదు చేయకపోవడంతోనే ఈ భూ వివాదం తలెత్తినట్లు చెప్పకనే చెప్పారు.... ఈ విషయంపై వివరణ కోరేందుకు తహశీల్దార్ కార్యాలయంకు వెళ్ళగా ఆయన అందుబాటులో లేరు..అసలే భూములకు ధరలు లేక కొంతకాలంగా క్రయవిక్రయాలు, జరుగక రియలేస్టేట్ రంగం దివాలా తీసింది..దీంతో ప్రభుత్వ ఖజానాకు సైతం గండిపడిందనే చెప్పుకోవచ్చు.. మరి అటువంటి తరుణంలో భూ మాఫియా సృష్టిస్తున్న వివాదాలతో మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లు అయిందనే చెప్పవచ్చు...కరీంనగర్ కమిషనరేట్ లో మళ్ళీ తలెతుతున్న భూ వివాదాలపై నయా కొత్వాల్ ఎలా స్పందిస్తారో చూడాలి..

# పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టంను అవలంబించాలి

**నేర సమీక్ష సమావేశంలో సిపి గౌస్ ఆలం**

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:





అన్ని పోలీస్ స్టేషన్లో పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టంలో అవలంబించాలని సిపి గౌస్ ఆలం అధికారులను ఆదేశించారు. శనివారం కరీంనగర్ రూరల్ సబ్ డివిజన్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్లు వారి పరిధిలోని పోలీసు స్టేషన్లను తరుచూ సందర్శిస్తూ పనితీరును పర్యవేక్షించాలన్నారు. డివిజన్ ల వారీగా ఏసీపీ అధికారులు డివిజన్ స్థాయిలో ప్రతినెల నేర సమీక్షలు నిర్వహించాలనీ సీసీసీ ద్వారా వచ్చే ఫిర్యాదులను ప్రాధాన్యత కల్పించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఆకస్మాత్తుగా తలెత్తే శాంతి భద్రతల సమస్యలను పరిష్కరించేందుకు సరైన లాఠీ , హెల్మెట్ మొదలగు వాటిని ఎల్లపుడు కలిగి వుండి సంసిద్ధంగా వుండలన్నారు. ఎస్ హెచ్ ఓ గా విధులు నిర్వహిస్తున్న ఎస్సై, ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు పోలీసు స్టేషన్ మేనేజ్మెంట్ సక్రమంగా నిర్వహించాలన్నారు. పోలీసుస్టేషన్ పరిసరాలు కనీస శుభ్రతను పాటించేలా చూడాలన్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలనీ సూచించారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసి వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాలు రికార్డుల్లో నమోదు చేయాలని పట్టుబడి పోలీసు స్టేషన్లలో వదిలివేయబడిన వాహనాలను వేలం వేసేందుకు పై అధికారులకు తెలపాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, పాయింట్ బుక్ ల ఏర్పాటు, సమన్లు మొదలుగు విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. డివిజన్ మొత్తాన్ని సెక్టార్లుగా విభజించాలని ప్రతి సెక్టార్ కి గాను ఏఎస్సై లేదా హెడ్ కానిస్టేబుల్ లను ఇంచార్జ్ అధికారులుగా నియమించాలని, తిరిగిసెక్టార్లను, ఒకే మార్గంలో వుండే రెండు మూడు గ్రామాలని కలిపి సబ్ సెక్టర్లుగా విభజించి వాటికి పోలీసు కానిస్టేబుళ్లను కేటాయించాలని సూచించారు. దీని ద్వారా క్షేత్ర స్థాయిలో సమస్యలు తెలుసుకోవడంతోపాటు ప్రజలకు సేవలందించగలమన్నారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా మరియు పి.డి.ఎస్. బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం, వంటి వాటిని గుర్తించి తగిన కేసులు నమోదు చేసి, వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. డ్రైవర్లకు ఎప్పటికప్పుడు సరైన శిక్షణ అందించాలన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ , కొత్తపల్లి ఎస్ హెచ్ ఓ గా విధులు నిర్వహిస్తున్న వసుంధర ఐపీఎస్ , ఇన్స్పెక్టర్లు ప్రదీప్ (రూరల్), ప్రకాష్ (చొప్పదండి ), స్వామి (తిమ్మాపూర్ ) లక్ష్మీ నారాయణ (మానకొండూర్) సంతోష్ కుమార్ (సీసీఆర్బి) ,డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల ఎస్సై లు ఇతర అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్‌బాబు

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని దరియాపూర్ మోడల్ స్కూల్‌లో 80లక్షల సిఎఎఫ్ గ్రాంట్ నిధులతో అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడ నిర్మాణం, టాయిలెట్స్, స్పోర్ట్స్ ఎమినిటీస్, స్పెషల్ రిపేర్స్, కెజిబివి పాఠశాలలో 30లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో డ్రైనేజీ, ప్రహారీగోడ ఎత్తు పెంచడం, 10 టాయిలెట్స్, అత్యవసర కనీస వసతులు కల్పించేందుకు చేపట్టిన అభివృద్ధి రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శనివారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ప్రిన్సిపల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

